www.flashindianews.com

FLASH INDIA NEWS
ప్రతిక్షణం.. ప్రజలకోసం...

# ఫ్లాష్ ఇండియా

తెలుగు దినపత్రిక

FLASH INDIA TELUGU DAILY

RNI NO.APTEL/2010/33229

**విలేకరులు కావలెను**

18 సం॥ లుగా వెలువడుతున్న "ఫ్లాష్ ఇండియా" తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు,నియోజకవర్గాల, మరియు మండలాల వారీగా విలేకరులు కావలెను..

సెల్ నెంబర్: 9951494039

సంపుటి : 17 | సంచిక : 172 | శుక్రవారం 14.08.2026 | ఎడిటర్ : కొమరాజు శ్రీనివాసులు | పేజీలు : 08 | వెల రూ : 2/-

## ఉభయ సభలు నిరవధిక వాయిదా

### ముగిసిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

- 19 రోజుల పాటు కొనసాగిన పార్లమెంట్ సమావేశాలు
- వందేమాతరం గీతాలాపన అనంతరం నిరవధిక వాయిదా
- ఉభయ సభల్లో 12 కీలక బిల్లులకు ఆమోదం
- ప్రజా సమస్యలపై మరింత మెరుగ్గా చర్చించాలని చైర్మన్ పిలుపు
- ప్రతిపక్షాల నినాదాల మధ్య రాజ్యసభలో మైన్స్ బిల్లు ఆమోదం
- మైన్స్ అండ్ మినరల్స్ సవరణ బిల్లు-2026కు రాజ్యసభ ఆమోదం

03





## నిరూపిస్తే రాజకీయం వదిలేస్తా

- నా వ్యాఖ్యల్లో ఎలాంటి రాజకీయ రహస్యం లేదు: పోచారం
- స్వార్థం ఉందని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా
- డబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తిని కాను.. ప్రజల కోసమే నా జీవితం
- కేసీఆర్ చేసిన అభివృద్ధిని చెబుతా.. రేవంత్ ఇచ్చినవీ చెబుతా
- ఉన్నది ఉన్నట్లు చెప్పడమే నా నైజం: బాన్సువాడ ఎమ్మెల్యే
- తలవంచే రాజకీయం కాదు.. ప్రజల కోసం పోరాడుతా
- నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వ సహకారం తప్పనిసరి

03

# మేమొచ్చాక టీజీపీఎస్సీ ప్రక్షాళన

## ఒక్కొక్కరు ఒక్కో రేవంత్ రెడ్డిలా మారండి..

### మైనారిటీ రిజర్వేషన్లకు మోదీ, అమిత్ షా వ్యతిరేకం

- ఎస్ఐఆర్ పేరుతో కుట్రలు జరుగుతున్నాయి: సీఎం రేవంత్‌రెడ్డి
- బెంగాల్ తర్వాత తెలంగాణే టార్గెట్ అంటున్నారు
- రాష్ట్రంలో 70 లక్షల ఓట్లు తొలగిస్తున్నారంటూ వార్తలు
- అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా అప్రమత్తంగా ఉండాలి
- ఓట్లు తొలగించే కుట్రలు ఫలించకూడదు: రేవంత్‌రెడ్డి
- ప్రతి బూత్‌లో ఒక్కో రేవంత్‌రెడ్డిలా పనిచేయాలి
- రాబోయే పది రోజులు కీలకం.. కార్యకర్తలకు సీఎం పిలుపు
- అర్హులైన వారి ఓట్లు పోకుండా బీఎల్‌ఏలు కాపాడాలి

03

**హిందూ, ముస్లింలు రెండు కళ్లలాంటి వారు**

**కాంగ్రెస్ నిజమైన లౌకిక పార్టీ అని సీఎం వ్యాఖ్య**

**పారదర్శకంగా గ్రూప్-1 పరీక్షలు నిర్వహించాం**

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** ఎస్ఐఆర్ పేరుతో కుట్రలు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బెంగాల్ తరువాత తెలంగాణే మా టార్గెట్ అని కొందరు అంటున్నారని, రాష్ట్రంలో 70 లక్షల ఓట్లు తొలగిస్తున్నారని వార్తలు వస్తున్నాయన్నారు. అర్హులైన వాళ్ల ఓట్లు పోకుండా చూడాలని ఓట్లు తొలగించిన వారి కుట్రలు ఫలించకూడదన్నారు. ఇవాళ హైదరాబాద్ లోని కొమురం భీమ్ ఆదివాసీ భవన్ లో జరిగిన మైనారిటీస్ ఎక్సలెన్స్ సమ్మిట్‌లో పాల్గొని మాట్లాడారు. ప్రతి పోలింగ్ బూత్‌లో ఉన్న ప్రతి ఒక్కరు ఒక్కో రేవంత్ రెడ్డిలా మారి రాబోయే పది రోజులు పని చేయాలన్నారు.గుజరాత్ నుంచి వస్తున్న వారిని అడ్డుకునేందుకు, ఈ రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు నడుము బిగించాలని పిలుపునిచ్చారు. ఓటర్ల పేర్లు రాయడంలో ఎలాంటి తప్పులు జరగవద్దని, చిన్న చిన్న తప్పులతో ఓట్లు పోయే పరిస్థితి రాకూడదన్నారు. బీఎల్ఓ పని ఎలా ఉన్నా మీరంతా బీఎల్ఏగా మారి అర్హులైన వాళ్ల ఓట్లు పోకుండా చూడాలన్నారు.




## సుప్రీంకోర్టులో సేవలు మరింత వేగవంతం

### 'ఓటుకు నోటు' కేసులో బిగ్ ట్విస్ట్..

- పెరిగిన న్యాయమూర్తుల సంఖ్యకు అనుగుణంగా కొత్త కోర్టు హాళ్లు
- 'ఓటుకు నోటు' కేసులో కీలక మలుపు.. మళ్లీ మొదటి నుంచి విచారణ
- పాత ధర్మాసనం న్యాయమూర్తుల పదవీ విరమణతో రీ-హియరింగ్
- కొత్త ధర్మాసనం ముందే పూర్తిస్థాయి వాదనలు వినాల్సిందే
- గతంలో రిజర్వ్ చేసిన తీర్పు.. ఇప్పుడు మళ్లీ మొదటికొచ్చిన కేసు

02




## తెలంగాణ సీఈఓ హెచ్చరిక

**రూ.5 చెల్లించి ఫారమ్ మళ్లీ నింపాలంటూ మోసపూరిత లింకులు**

**ఈసీఐ పేరుతో ఓటర్లకు మోసపూరిత సందేశాలు**

- ఓటర్ ఫారమ్‌లు తిరస్కరించారంటూ నకిలీ సందేశాలు
- రూ.5 చెల్లించి ఫారమ్ మళ్లీ నింపాలంటూ మోసపూరిత లింకులు
- బ్యాంకింగ్ వివరాలు, కార్డు సీవీవీ, ఏటీఎం పిన్ సేకరణకు యత్నం
- ఈసీ పేరుతో వచ్చే ఫేక్ మెసేజ్‌లపై అప్రమత్తంగా ఉండాలి
- ఎన్నికల సంఘం ఎలాంటి రుసుములు వసూలు చేయదు
- బ్యాంకింగ్ వివరాలు కోరుతూ ఈసీ ఎలాంటి సందేశాలు పంపదు
- నకిలీ కాల్స్, లింకులకు స్పందించొద్దని అధికారుల హెచ్చరిక
- ఫేక్ మెసేజ్‌లు వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి

02




## రేవంత్ రెడ్డి.. సీఎంవా? రియల్ ఎస్టేట్ ఏజెంట్‌వా?

### మంత్రి పొంగులేటి మాటకు విలువ లేదా?

**సర్వే నం.83పై హైకోర్టులో కేసు ఉండగానే వేలం ఎందుకు?**

**ఆగస్టు 17, 21 తేదీల్లో జరగనున్న వేలాలను రద్దు చేయాలి**

- 10.63 ఎకరాల భూముల వేలాపై మాజీ మంత్రి అభ్యంతరం
- ప్రతిపక్షంలో ఒక మాట.. అధికారంలో మరో మాటా?: హరీశ్‌రావు
- 2020లో ఇదే భూముల కోసం కోర్టును ఆశ్రయించిన రేవంత్‌రెడ్డి
- సీఎం అయ్యాక అదే భూములపై థర్డ్‌పార్టీ హక్కుల సృష్టికి అనుమతేలా?

03

రేవంత్ రెడ్డి.. ఎక్కడ ప్రభుత్వ భూములు కనిపిస్తే అక్కడ అమ్మకాలేనా? నాడు ప్రభుత్వ భూములు పెద్దలు ఇచ్చిన జాతి సంపద అని ఉపన్యాసాలు దంచిన నువ్వు.. నేడు ఎక్కడ భూములు కనిపిస్తే అక్కడ వేలం వేస్తూ, ప్రజల ఆస్తులను అమ్మకానికి పెడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కంచె గచ్చిబౌలి, లగచర్ల, మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ నేడు రాయదుర్గ్ ఇలా ఎక్కడిక్కడ భూములు అమ్మే కుట్రలు చేస్తుండటం సిగ్గుచేటున్నారు.



## ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు




**ఒక్కో కుట్టు మిషన్ విలువ రూ.12 వేలు**

- 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు' పథకం ప్రారంభం
- బీసీ మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యం: పొన్నం
- 100 శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్లు
- రాష్ట్రవ్యాప్తంగా 1.19 లక్షల మంది మహిళలకు లబ్ధి
- 119 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 1,000 మిషన్లు

05



## ఇటీవలే మోడీతో భేటీ.. ఇంతలోనే..

బీజేపీ-అకాలీదళ్ పొత్తుపై మళ్లీ ఊపందుకున్న ఊహాగానాలు
మోదీతో భేటీ అనంతరం దాడి.. రాజకీయ వర్గాల్లో చర్చ
సాగు చట్టాల వివాదంతో గతంలో ఎన్డీయేకు అకాలీదళ్ గుడ్‌బై
పంజాబ్ ఎన్నికల వేళ బాదల్‌పై దాడి రాజకీయంగా హాట్‌టాపిక్

05

# తెలంగాణ సీఈఓ హెచ్చరిక




**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పేరుతో ఓటర్లను బురిడీ కొట్టించేందుకు సైబర్ నేరగాళ్లు యత్నిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి దృష్టికి వచ్చింది. ఓటర్ల గుర్తింపు కార్డులు, ఎన్యూమరేషన్ ఫారమ్‌లలో వివరాలు సరిపోలడం లేదని, అందువల్ల ఫారమ్‌లు తిరస్కరించబడ్డాయని పేర్కొంటూ పలువురికి మోసపూరిత సందేశాలు వస్తున్నట్లు అధికారులు గుర్తించారు. సదరు మెసేజ్‌లలో ఒక నిర్దిష్ట నంబర్‌కు కాల్ చేయాలని లేదా వాట్సప్ ద్వారా పంపిన లింక్‌ను ఓపెన్ చేసి, నెట్ బ్యాంకింగ్, క్రెడిట్/డెబిట్ కార్డు ద్వారా రూ.5 చెల్లించి ఫారమ్‌ను మళ్లీ నింపాలని కోరుతున్నారు. ఈ ప్రక్రియలో బ్యాంకింగ్ లాగిన్ వివరాలు, పాస్‌వర్డ్‌లు, కార్డ్ సీవీవీ నంబర్, ఏటీఎం పిన్ వంటి అత్యంత రహస్యమైన వివరాలను సేకరిస్తూ ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు.

**ఎన్నికల సంఘం స్పష్టత**

భారత ఎన్నికల కమిషన్ లేదా తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ఎలాంటి రుసుములు వసూలు చేసేందుకు లేదా వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు కోరేందుకు ఇటువంటి సందేశాలను, లింక్‌లను పంపదని సీఈఓ కార్యాలయం స్పష్టం చేసింది. ECI లేదా CEO పేరుతో వచ్చే మోసపూరిత సందేశాలు, కాల్స్ పట్ల ఓటర్లు తీవ్ర అప్రమత్తంగా ఉండాలని, వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని, ఎలాంటి స్పందనా ఇవ్వవద్దని సూచించారు. ఒకవేళ ఎవరికైనా ఇలాంటి సందేశాలు లేదా కాల్స్ వస్తే వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో గానీ, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో గానీ ఫిర్యాదు చేయాలని కోరారు.

# సుప్రీంకోర్టులో సేవలు మరింత వేగవంతం

**న్యూ ఢిల్లీ :** దేశ సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు లో కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేసే దిశగా మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. సుప్రీంకోర్టు ప్రాంగణంలో కొత్తగా ఏర్పాటు చేసిన 18, 19వ కోర్టు హాళ్లను ఇవాళ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అధికారికంగా ప్రారంభించారు. అయితే, సుప్రీంకోర్టులో పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించేందుకు, న్యాయ విచారణ వేగాన్ని పెంచేందుకు న్యాయమూర్తుల సంఖ్యను 37కి పెంచుతూ ఇటీవల పార్లమెంటు చట్ట సవరణ చేసిన సంగతి తెలిసిందే. పార్లమెంటులో ఉభయ సభలు ఆమోదించిన ఈ బిల్లుకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేశారు. ఈ మేరకు అనంతరం కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ సంబంధిత నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ చట్టం తక్షణమే అమల్లోకి రావడంతో, పెరిగిన న్యాయమూర్తుల సంఖ్యకు తగినట్లుగా మౌలిక వసతులను కల్పిస్తూ సుప్రీంకోర్టులో రెండు కొత్త కోర్టు హాళ్లను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, సీనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

**'ఓటుకు నోటు' కేసులో బిగ్ ట్విస్ట్.. సీజేఐ సూర్యకాంత్ కీలక ఆదేశాలు**

రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రకంపనలు సృష్టించిన సంచలనాత్మక ఓటుకు నోటు కేసు విచారణలో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. దేశ సర్వోన్నత న్యాయ-స్థానం సుప్రీంకోర్టు లో ఈ కేసు విచారణ మళ్లీ మొదటికొచ్చింది. గతంలో ఈ కేసులో విచారణ జరిపి తీర్పు రిజర్వ్ చేసిన విషయం తెలిసిందే. అయితే, సుదీర్ఘంగా వాదనలు విన్న ధర్మాసనంలోని న్యాయమూర్తులు ఇటీవలే పదవీ విరమణ పొందడంతో, నిబంధనల ప్రకారం ఈ కేసు వాదనలను మళ్లీ మొదటి నుంచి వినాల్సి ఉంటుందని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. దీంతో మరోసారి ఓటుకు నోటు కేసు విచారణ తెరపైకి రానుంది.

**కొత్త ధర్మాసనం విచారించాల్సిందే..**

అయితే, పదేళ్ల క్రితం తెలుగు రాష్ట్రాల్లో పొలిటికల్ హీట్ పుట్టించిన 'ఓటుకు నోటు' వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టులో గతంలో సుదీర్ఘంగా విచారణ జరిగింది. అయితే, ఆ వాదనలు విన్న బెంచ్‌లోని జడ్జీలు రిటైర్ కావడంతో సాంకేతిక కారణాల వల్ల విచారణ పూర్తికాకుండా నిలిచిపోయింది. కేసుల కేటాయింపు ప్రక్రియలో భాగంగా ఈ వ్యవహారం సీజేఐ ముందుకు రాగా, న్యాయ ప్రక్రియ నియమాల ప్రకారం పాత వాదనలను పరిగణనలోకి తీసుకోలేమని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. అందువల్ల ఈ కేసును కొత్త ధర్మాసనం విచారించాల్సి ఉంటుందని, మొదటి నుంచే పూర్తిస్థాయి వాదనలు వింటామని వెల్లడించారు. రాజకీయంగా ఎంతో ప్రాధాన్యం ఉన్న కేసు కావడంతో, దీనిని వేగవంతంగా విచారించేందుకు వీలుగా త్వరలోనే ఓ ప్రత్యేక ధర్మాసనాన్ని కేటాయించబోతున్నట్లుగా తెలుస్తోంది. నూతన బెంచ్ ఏర్పాటు తర్వాత పిటిషనర్లు, ప్రతివాదుల తరఫు న్యాయవాదులు తమ వాదనలను మళ్లీ ఫ్రెష్‌గా వినిపించనున్నారు. ఇన్నాళ్లు ఉలుకూ పలుకూలేని 'ఓటుకు నోటు' వ్యవహారం సుప్రీంకోర్టులో రీ హియరింగ్ కానుండటంతో అటు న్యాయవాదుల్లోనూ.. ఇటు రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది.

# ఆలింపూర్ దుర్గామాత ఆలయంలో చోరీ..

**బచ్చన్నపేట,ఫ్లాష్ ఇండియా :** బచ్చన్నపేట మండలంలోని ఆలింపూర్ గ్రామ శివారులో ఉన్న దుర్గామాత ఆలయంలో అర్ధరాత్రి భారీ దొంగతనం జరిగింది. గుర్తు తెలియని దొంగలు ఆలయ తాళాలు పగులగొట్టి లోపలికి చొరబడి, అమ్మవారి బంగారు, వెండి ఆభరణాలను దోచుకెళ్లారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఆలింపూర్ గ్రామానికి చెందిన పూజారి బంటు గోవర్ధన్ బుధవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో పూజా కార్యక్రమాలు ముగించుకుని గుడికి తాళం వేసి ఇంటికి వెళ్లారు. మరుసటి రోజు గురువారం ఆగస్టు 13న ఉదయం 5:30 గంటలకు తిరిగి వచ్చేసరికి ఆలయం తాళాలు పగులగొట్టి ఉన్నాయి. గుడి లోపలికి వెళ్లి చూడగా అమ్మవారి మెడలోని సుమారు 0.6 గ్రాముల బంగారు పుస్తెల తాడు (విలువ రూ. 20,000), అలాగే 2 తులాల వెండి మెట్టెలు, 1 తులం వెండి చైన్, అర తులం వెండి ముక్కు పోగు, 25 తులాల బరువు గల వెండి దీపం.. మొత్తంగా సుమారు 28.5 తులాల వెండి ఆభరణాలు (విలువ రూ. 30,000) మాయమయ్యాయి. దొంగిలించబడిన మొత్తం సొత్తు విలువ రూ. 50,000 ఉంటుందని బాధితుడు పేర్కొన్నారు. ఆలయ పూజారి బంటు గోవ-ర్ధన్ ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు. రెండు రోజుల్లోనే మండలం లో వరుసగా దొంగతనాలు జరగడం తో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## హాస్టల్ కోసం విద్యార్థుల నిరసనలు

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** విద్యా సంవత్సరం ప్రారంభమై రోజులు గడు-స్తున్నా హాస్టల్ కేటాయించలేదని నిజాం కాలేజీ విద్యార్థులు గురువారం ఆందోళనకు దిగారు. హాస్టల్ అలాట్ చేయాలని డిమాండ్ చేస్తూ కాలేజీ ప్రిన్సిపాల్ సీహెచ్. శ్రీనివాస్ ఛాంబర్‌ను ముట్టడించించారు. దీంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. వెంటనే పోలీసులు జోక్యం చేసుకొని విద్యార్థులను అదుపుచేశారు. వసతి, భోజన సదుపా-యాలు లేక బయటి ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ సంర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. రెగ్యులర్‌తో పాటు సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు వెంటనే హాస్టల్ వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై విద్యా శాఖ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

**ఆయుష్ వైద్య విద్యార్థుల ధర్నా..**

మరోవైపు, పెండింగ్‌లో ఉన్న స్టైఫండ్ పెంపు కోరుతూ ఆయుష్ హౌస్ సర్జన్లు, పోస్టు గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు ఇవాళ ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఆయుష్ హెచ్ఎస్ అండ్ పీజీ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో.. ఇతర వైద్య విద్యార్థులతో పోలిస్తే తమ స్టైఫండ్‌లో అసమానతలు ఎందుకని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పట్టించుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేసిన విద్యార్థులు.. పనికి తగిన వేతనం చెల్లించాలని, స్టైఫండ్ పెంపుపై ప్రభుత్వం వెంటనే జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ఏఐసీసీ ఇన్‌చార్జ్ సచిన్ సావంత్‌తో గడ్డం చంద్రశేఖర్ రెడ్డి భేటీ



**కామారెడ్డి,ఫ్లాష్ ఇండియా :** హైదరాబాద్ గాంధీభవన్‌లోని ఏఐసీసీ ఛాంబర్‌లో తెలంగాణ ఏఐసీసీ ఇన్‌చార్జ్ సచిన్ సావంత్‌తో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గురువారం వన్ టు వన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి గత 14 నెలలుగా పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల ప్రచారం పై చేసిన కృషిని గడ్డం చంద్రశేఖర్ రెడ్డి సచిన్ సావంత్‌కు వివరించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ చేపట్టిన సేవా కార్యక్రమాలను వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సచిన్ సావంత్ సూచించారు. ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న గడ్డం చంద్రశేఖర్ రెడ్డి సేవలను ఆయన అభినందించారు. ఇదే స్ఫూర్తితో ప్రజాసేవను కొనసాగిస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, రాబోయే రోజుల్లో గడ్డం చంద్రశేఖర్ రెడ్డికి మరింత మంచి గుర్తింపు లభించాలని సచిన్ సావంత్ ఆకాంక్షించారు. ఈ భేటీలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం, ప్రజాసమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన పార్టీ కార్యక్రమాలపై సవివరంగా చర్చించినట్లు గడ్డం చంద్ర శేఖర్ రెడ్డి తెలిపారు.

# రాష్ట్రంలో పెరిగిన పోలింగ్ కేంద్రాలు

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** రాష్ట్రంలో పోలింగ్‌సెంటర్ల సంఖ్య ఫైనల్‌అయింది. ఎస్ఐఆర్‌ప్రక్రియలో భాగంగా వాటిని పునర్ వ్యవస్థీకరించారు. గరిష్టంగా 1200 మంది ఓటర్లకు ఒక పోలింగ్‌కేంద్రం ఉండేలా కేంద్ర ఎన్నికల సంఘం కీలకమైన మార్గదర్శకాలను జారీచేసింది. రాష్ట్రంలో ఎస్ఐఆర్‌తో 2.64కోట్ల మంది ఓటర్లు ఉన్నట్టు తేలింది. వీరికి అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను పునర్వ్యవస్థీకరించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 35,985 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఇకపై 36,353 కానున్నాయి. వీటిలో ఇప్పటివరకు ఉన్న 92 పోలింగ్‌కేంద్రాలను తొలగించడం, లేదా కలపడం చేశారు. మరో 460 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. దీంతో మొత్తం 36,353 పోలింగ్‌కేంద్రాలు ఉన్నాయి. ఇప్పటివరకు ఉన్న వాటిలో 551 పోలింగ్ కేంద్రాలను మరో స్కూల్, కాలేజీ భవనానికి మార్చారు. మరో 335 పోలింగ్‌కేంద్రాల పేర్లను మార్చారు. గతంలో ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1500 మంది వరకు ఓటర్లు ఉండేవారు. కానీ ఇంత పెద్దసంఖ్యలో బారులుతీరి ఉండటం, ఉదయాన్నే ఎక్కువ మంది ఓటర్లు తరలిరావడం, వారంతా మధ్యాహ్నం వరకు వేచి ఉండాల్సి వస్తుంది. దీంతో కొందరు క్యూ లైన్‌ను చూసి ఓపిక లేక ఓటు వేయడానికి నిరాకరిస్తున్నారు. తమ ఇతర పనులకు వెళ్లిపోతున్నారు.

**ఫ్యామిలీ ఒకే బూత్ లో..**

తక్కువ సంఖ్యలో ఓటర్లను ఒక్కో పోలింగ్ కేంద్రానికి ప్రతిపాదించడం ద్వారా త్వరగా ఓటు వేయగలుగుతారని ఎన్నికల అధికారులు అంచనా వేశారు. అందుకు అనుగుణంగా రాష్ట్రంలో 73 లక్షల ఓటర్లు తగ్గినా కూడా పోలింగ్‌కేంద్రాల సంఖ్య 460 పెరిగిందని అధికారులు పేర్కొంటున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 639, మేడ్చల్‌లో 601, కుత్బుల్లాపూర్‌లో 592, ఎల్బీనగర్‌లో 577, రాజేంద్రనగర్‌లో 521, మహేశ్వరం నియోజకవర్గంలో 515 అత్యధికంగా పోలింగ్‌కేంద్రాలు ఉన్నాయి. ఒక కుటుంబంలోని వారందరు ఒకే పోలింగ్‌కేంద్రంలో ఉండేలా చూడాలని, ఒక ప్రాంతానికి చెందిన వారందరికి ఈ సమీపంలోని పోలింగ్‌కేంద్రమే ఉండే విధంగా చూడాలని, వీలైనంత తక్కువ దూరంలో పోలింగ్‌కేంద్రం ఉండాలని ఎన్నికల సంఘం మార్గదర్శకాలు జారీచేసింది. పోలింగ్‌కేంద్రం పక్కా భవనం అయి ఉండి, ఎలాంటి అగ్నిప్రమాదాలు, వర్షాలకు ఆస్కారం లేకుండా వెలుతురు ఉండేలా ఎంపిక చేయాలని సూచించింది.

**ఫ్యామిలీ సర్టిఫికెట్ చెల్లదు : కేంద్ర ఎన్నికల సంఘం క్లారిటీ**

తెలంగాణ ప్రభుత్వం జారీచేస్తున్న ఫ్యామిలీ రిజిస్టర్‌సర్టిఫికెట్(ఎఫ్ఆర్సీ)లను ఎస్ఐఆర్‌కు ఆమోదించబోమని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈ మేరకు బుధవారం కేంద్ర ఎన్నికల సంఘం.. స్టేట్ ఎలక్షన్ కమిషన్ కు లేఖ రాసింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మీ సేవా కేంద్రాల్లో ఎఫ్ఆర్సీలను జారీ చేయనున్నట్టు ప్రకటించింది. రేషన్ కార్డు ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని సూచించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జులై 25న జీవో 172 జారీచేసింది. దీనిపై పలువురు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. 2013లో ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో మెమో 11496 నిబంధనల ద్వారా జారీ అయ్యే ఫ్యామిలీ సర్టిఫికెట్‌ను అనుమతిస్తామని పేర్కొన్నది. కాగా, రాష్ట్రంలో చాలా మందికి తాము ఇక్కడి వారమేనని నిరూపించుకోవడానికి సరైన డాక్యుమెంట్లు లేవు. దీంతో తాము ఓటుహక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ప్రభుత్వానికి విన్నవించడంతో రెవెన్యూశాఖ ద్వారా ఫ్యామిలీ సర్టిఫికెట్‌జారీకి జీవో జారీచేసింది. అయితే దీనిపై కొందరు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. నిబంధనలను విరుద్ధంగా ఉందని, రేషన్‌కార్డు ఉన్న వారందరికీ ఈ సర్టిఫికెట్‌ఇస్తున్నారని, దీంతో అనర్హులు ఓటర్లుగా గుర్తింపు పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. సదరు జీవోను అనుమతించొద్దని కోరారు. దీంతో జీవోను పరిశీలించిన కేంద్ర ఎన్నికల సంఘం రేషన్ కార్డు ఎస్ఐఆర్‌ను ఆమోదించడానికి అనువైన డాక్యుమెంట్‌కాదని, గతంలో సుప్రీంకోర్టు కూడా చెప్పిందని గుర్తుచేసింది. ఈ నేపథ్యంలో రేషన్ కార్డు ఆధారంగా జారీచేసే ఎఫ్ఆర్సీని సర్ కు అనుమతించబోమని కేంద్ర ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్‌కుమార్‌లేఖ రాశారు.

# యూనిటీ మాల్ ఒప్పందంపై విచారణ జరగాలి

**ఢిల్లీ:** తెలంగాణలో ప్రజల సొమ్ము దోచుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ పడుతున్నాయని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్ల అవినీతిని మించి కాంగ్రెస్ దోచుకోవాలని చూస్తోందని విమర్శించారు. ఈ రెండు పార్టీలు ఒకే నాణేనికి ఇరువైపులా ఉన్నటువంటివని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా యూనిటీ మాల్ పేరుతో జరిగిన ఒప్పందంపై సమగ్ర విచారణ జరపాలని ఎంపీ డిమాండ్ చేశారు.కేంద్రం ఇచ్చిన రూ.202 కోట్లతో యూనిటీ మాల్ నిర్మించాలని నిర్ణయించారని ఎంపీ రఘునందర్ రావు అన్నారు. అందుకు తెలంగాణ ప్రభుత్వం ఆరు ఎకరాలకు పైగా భూమి ఇచ్చిందన్నారు. అయితే, ఈ ఒప్పందంలో అవినీతి జరిగిందన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపై విచారణ జరగాలని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు. కేటీఆర్ తప్పు చేస్తే విచారణ జరిగినప్పుడు, కాంగ్రెస్ తప్పు చేస్తే విచారణ ఎందుకు ఉండకూడదని ప్రశ్నించారు. 2018లో బీఆర్ఎస్ హయాంలో 10 ఎకరాల భూమిని ప్రైవేట్ సంస్థకు కేటాయించారని, దానిపైనా విచారణ జరగాలన్నారు. ఈ రెండు భూకేటాయింపు ఒప్పందాలపై సమదృష్టితో దర్యాప్తు జరపాలని రఘునందన్ డిమాండ్ చేశారు.యూనిటీ మాల్, గత బీఆర్ఎస్ భూకేటాయింపులపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ కోరుతూ కేంద్ర విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు ఎంపీ చెప్పుకొచ్చారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టుపై డీపీఆర్ నుంచి చివరి చెల్లింపు వరకు సీబీఐ విచారణ జరపాలన్నారు. కేవలం మూడు బ్యారేజీలపై కాకుండా మె-ుత్తం ప్రాజెక్టుపై దర్యాప్తు చేయాలన్నారు. కాళేశ్వరం మొత్తం ప్రాజెక్టుపై విచారణ జరిపించాలని కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయాలని ఎంపీ సూచించారు. దానిపై కేంద్ర హోంమంత్రిని కలిసి దర్యాప్తు జరిగేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. మ-రోవైపు, రింగ్ రోడ్డు, ఫార్ములా-ఈ రేస్, కాళేశ్వరం అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చిందని ఎంపీ మండిపడ్డారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ ప్రజల దృష్టిని మళ్లిస్తున్నాయని రఘునందన్ రావు విమర్శించారు. వీళ్లిద్దరూ అవినీతిలో అన్నదమ్ములంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ సందర్భంగా తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రావాలని ప్రజలకు బీజేపీ విజ్ఞప్తి చేస్తోందన్నారు. హైదరాబాద్‌లో భూముల విలువ ఎకరాకు వందల కోట్లకు చేరిందని, ప్రజల ఆస్తులను విక్రయించే హక్కు ప్రభుత్వాలకు లేదని ఎంపీ తేల్చి చెప్పారు. ప్రజల ఆస్తులకు ప్రభుత్వాలు కస్టోడియన్లుగా ఉండాలని, అంతేకానీ యజమానులుగా వ్యవహరించొద్దని ఆయన పేర్కొన్నారు.

# ఈగల్ అధికారుల పై గంజాయి వ్యాపారుల దాడి..



**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** హైదరాబాద్ బాలానగర్ లో గంజాయి స్మగ్లర్లు బరితెగించారు. సోదాలకు వెళ్లిన ఈగల్ అధికారుల పై గంజాయి స్మగ్లర్ లు కత్తితో దాడి చేయడంతో పాటు కుక్కలను వదిలి భయభ్రాంతులకు గురి చేసేందుకు ప్రయత్నించారు. అయినా ఈగల్ అధికారులు బాలానగర్ లోని గంజాయి స్మగ్లర్లు బొల్ల కిరణ్ కుమార్, బొల్ల దుర్గాప్రసాద్, బొల్ల కమలాకర్ లను అదుపులోకి తీసుకున్నారు. ఈ స్మగ్లర్ లు ఒడిసా నుంచి గంజాయి ని తీసుకువచ్చి వాటిని చిన్న చిన్న పాకెట్లలోకి మార్చి వాటిని డెడ్ డ్రాప్ పద్ధతిలో వినియోగదారులకు సరఫరా చేస్తున్నారు. ఈ సమాచారం అందుకున్న ఈగల్ అధికారులు బుధవారం రాత్రి బాలానగర్ లో సోదాలకు వెళ్ళినప్పుడు స్మగ్లర్లు నానా హంగామా సృష్టించి ఈగల్ అధికారుల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేశారు.ఓ దశలో స్మగ్లర్ లో ఒకరు ఏకంగా నాలుగు అంతస్తుల భవనం పై ఎక్కి తనను పట్టుకుంటే దూకేస్తానని బెదిరించాడు. ఈగల్ అధికారులు చాకచక్యంగా సోదాలను నిర్వహించి దాదాపు 14 కేజీలకు పైగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ స్మగ్లర్ లు 2025 నుంచి దాదాపు 1400 వందల ఆన్ లైన్ లావాదేవిలను నిర్వహించి 20 లక్షలకు పైగా నగదును వినియోగదారుల నుంచి తీసుకున్న వివరాలను ఈగల్ అధికారులు సేకరించారు. ఈ స్మగ్లర్ ముఠాలో మొత్తం 31 మంది సరఫరాదారులు, 240 మంది వినియోగదారులు ఉన్నట్లు ఈగల్ అధికారులు గుర్తించారు. ప్రస్తుతం ప్రధాన స్మగ్లర్ ల ముఠాతో పాటు కొంత మంది వినియోగదారులను అరెస్టు చేశారు. గంజాయి ముఠా దాడి పై స్థానిక పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు తో పాటు స్మగ్లర్ ల దందా పై మరింత లోతుగా దర్యాప్తు చేస-్తున్నామని ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్య తెలిపారు.

ఫ్లాష్ ఇండియా దినపత్రిక బుక్ చేసుకోవాలి అనుకుంటున్నారా లేదా మీ వ్యాపార ప్రకటనల కోసం మమ్మల్ని సంప్రదించండి 7730032999 flashindiadaily@gmail.com

# రేవంత్ రెడ్డి.. సీఎంవా? రియల్ ఎస్టేట్ ఏజెంట్‌వా?

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** రాయదుర్గం పన్మక్త గ్రామంలోని సర్వే నం.83/1లో 10.63 ఎకరాల హెరిటేజ్ భూమిని టీజీఐఐసీ వేలం వేయడాన్ని ఉపసంహరించుకోవాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. 2020లో ఇదే భూములపై రక్షణ కోరుతూ కోర్టు మెట్లు ఎక్కిన రేవంత్ రెడ్డి.. నేడు ముఖ్యమంత్రి అయ్యాక అదే భూమిపై థర్డ్ పార్టీ హక్కులు సృష్టించేలా వేలానికి ఎలా అనుమతిస్తున్నారు? ప్రతిపక్షంలో ఒక మాట.. అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాటనా? అని మండిపడ్డారు. ఈ మేరకు ఈ భూములను వేయడానికి సిద్ధం కావడం తీవ్రంగా ఖండిస్తూ ఇవాళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. ఆగస్టు 17, 21 తేదీల్లో జరగనున్న టీజీఐఐసీ వేలాలను వెంటనే నిలిపివేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

**ఎందుకంత తొందరపడుతున్నారు?:**

రేవంత్ రెడ్డి.. ఎక్కడ ప్రభుత్వ భూములు కనిపిస్తే అక్కడ అమ్మకాలేనా? నాడు ప్రభుత్వ భూములు పెద్దలు ఇచ్చిన జాతి సంపద అని ఉపన్యాసాలు దంచిన నువ్వు.. నేడు ఎక్కడ భూములు కనిపిస్తే అక్కడ వేలం వేస్తూ, ప్రజల ఆస్తులను అమ్మకానికి పెడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కంచె గచ్చిబౌలి, లగచర్ల, మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ నేడు రాయదుర్గ్ ఇలా ఎక్కడిక్కడ భూములు అమ్మే కుట్రలు చేస్తుండటం సిగ్గుచేటున్నారు. రాయదుర్గ్ లోని సర్వే నం.83ను హెరిటేజ్ సైట్‌గా గుర్తించినట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయని హెరిటేజ్ భూములను కాపాడాల్సిన ప్రభుత్వం.. వాటినే వేలం వేసి అమ్మేందుకు ఎందుకు తొందరపడుతోంది? మీ అనుయాయులకు మేలు చేసేందుకేనా? అని నిలదీశారు. ఇదే సర్వే నంబర్‌లో గతంలో 6.2 ఎకరాలు సుమారు ఎకరాకు 237 కోట్ల చొప్పున వేలం వేస్తే, ఎస్బిఐ కోర్టుకు ఎక్కింది. కోర్టు అంక్షితలు వేసింది. ప్రస్తుతం ఈ అంశం హైకోర్టు పరిధిలో ఉందని గుర్తు చేశారు. అయినా అదే సర్వే నంబర్‌లో మరో 10.63 ఎకరాలను వేలం వేయడం వెనుక ఆంతర్యం ఏమిటి? న్యాయ వ్యవస్థ అంటే మీకు గౌరవం లేదా? అని ప్రశ్నించారు.

**సీఎంవా? రియల్ ఎస్టేట్ ఏజటటంట్‌వా?:**

సర్వే నం.83కు సంబంధించిన హెరిటేజ్, రెవెన్యూ, సర్వే, వక్ఫ్ రికార్డులన్నింటినీ బయటకు తీసి సమగ్రంగా విచారణ జరిపి, వాస్తవాలు నిగ్గు తేల్చాలని హక్కులు, వివాదాలు తేలకముందే ఈ భూములను కొనుగోలు చేస్తే.. భవిష్యత్తులో న్యాయపరమైన సమస్యలు తప్పవని హెచ్చరిస్తున్నామన్నారు. భవిష్యత్ తరాలకు అందించాల్సిన విలువైన హెరిటేజ్ భూములను అమ్మాలని చూడటం దారుణం అని రియల్ ఎస్టేట్ వ్యాపారిలా కాకుండా.. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వ్యవహరించాలన్నారు. అనుముల బ్రదర్స్ ప్రయోజనాల కోసం కాదు.. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, తెలంగాణ ప్రయోజనాలను కాపాడే ముఖ్యమంత్రిగా ఉండండి. లేదంటే చరిత్ర హీనుడిగా మిగిలిపోతారని హెచ్చరించారు.

**మంత్రి పొంగులేటి మాటకు విలువ లేదా?**

నాడు పీసీసీ అధ్యక్షుడిగా ప్రభుత్వ భూములను తెలంగాణ జాతి సంపదగా అభివర్ణించిన రేవంత్ రెడ్డి.. అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చారు. "ఇంచు ప్రభుత్వ భూమిని కూడా అమ్మబోము" అన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వ భూములను అమ్మబోమని చెప్పిన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాటలకు విలువ లేదా? భూముల వేలంపై రేవంత్ రెడ్డి వైఖరి చూస్తుంటే ఊసరవెల్లి సైతం సిగ్గుపడే పరిస్థితి వచ్చిందన్నారు. సుప్రీంకోర్టు కూడా ఆస్తిని పరిరక్షించడం, కొత్తగా థర్డ్-పార్టీ ప్రయోజనాలు సృష్టించకుండా చూడాల్సిన అవసరాన్ని స్పష్టం చేసిందన్నారు.



# ఎమ్మెల్యేకు సర్పంచ్ వినతి

**మాడ్గుల,ఫ్లాష్ ఇండియా :** మాడ్గుల మండలం సంద్రల్‌గడ్డ గ్రామపంచాయతీకి రేషన్ షాప్ మంజూరు చేయాలని కోరుతూ గురువారం సర్పంచ్ జైపాల్ నాయక్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ పరిధిలోని తోడేలుగుండు తండా, రెడ్డిపురం గ్రామాల ప్రజలు సమీపంలోని చంద్రాయన్‌పల్లి, కలకొండ గ్రామాలకు వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకోవాల్సి వస్తోందని తెలిపారు. దీంతో తండా గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే సంద్రల్‌గడ్డ గ్రామపంచాయతీకి రేషన్ షాప్ మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. సర్పంచ్ వినతిపై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సానుకూలంగా స్పందించి, త్వరలోనే రేషన్ షాప్ మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. దీంతో సర్పంచ్ గ్రామస్తుల తరఫున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరోగ్యరెడ్డి, లూర్ధ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉభయ సభలు నిరవధిక వాయిదా



**న్యూ ఢిల్లీ :** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు గురువారంతో ముగిశాయి. మొత్తం 19 రోజుల పాటు సాగిన ఈ సమావేశాల ముగింపు సందర్భంగా లోక్‌సభ, రాజ్యసభలు 'వందేమాతరం' గీతాలాపన అనంతరం నిరవధికంగా వాయిదా పడ్డాయి. ఈ సమావేశాల కాలంలో పార్లమెంట్ ఉభయ సభలు మొత్తం 12 కీలక బిల్లులకు ఆమోదం తెలిపాయి. తదుపరి సమావేశాల్లో సభ్యులు మరింత మెరుగ్గా పనిచేసి ప్రజాసమస్యలపై చర్చించాలని రాజ్యసభ చైర్మన్ పిలుపునిచ్చారు. సమావేశాల చివరి రోజున ప్రతిపక్షాల ఆందోళనలు, నినాదాల మధ్యే రాజ్యసభ మైన్స్ అండ్ మినరల్స్ సవరణ బిల్లు - 2026'ను ఆమోదించింది. అంతకుముందు రోజు (బుధవారం) లోక్‌సభ ఆమోదించిన ఈ బిల్లుపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి చర్చకు సమాధానమిచ్చారు. కేంద్రం విచారణాధికారాలు లేదా నిబంధనలకు లోబడి మాత్రమే రాష్ట్ర ప్రభుత్వాలు ఖనిజ హక్కులు, భూములపై పన్నులు, సెస్సులు విధించేలా ఈ బిల్లు పరిమితులు విధిస్తుందన్నారు. మరోవైపు లోక్‌సభలో ప్రతిపక్షాల నిరసనలు మిన్నంటాయి. గురువారం ఉదయం 11 గంటలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభలోకి రాగానే.. క్షమాపణ చెప్పాలి, "లాఠీఛార్జ్‌కు ఆదేశించింది ఎవరు?" అని ప్రశ్నిస్తూ ప్రతిపక్ష ఎంపీలు తీవ్రస్థాయిలో నినాదాలు చేశారు. అధికార పక్ష ఎంపీలు సైతం నినాదాలు చేయగా, అమిత్ షా వారిని శాంతించి సీట్లలో కూర్చోవాలని సైగ చేయడంతో ఎన్డీయే ఎంపీలు మౌనంగా కూర్చున్నారు. ప్రతిపక్షాల నిరసనలు, నినాదాల మధ్యే ప్రధాని నరేంద్ర మోదీ కూడా సభకు చేరుకున్నారు. అనంతరం వందేమాతర గీతాన్ని ఆలపించగా.. స్పీకర్ లోక్‌సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

# మేమొచ్చాక టీజీపీఎస్సీ ప్రక్షాళన

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** వాత తెలంగాణే మా టార్గెట్ అని కొందరు అంటున్నారని, రాష్ట్రంలో 70 లక్షల ఓట్లు తొలగిస్తున్నారని వార్తలు వస్తున్నాయన్నారు. అర్హులైన వాళ్ల ఓట్లు పోకుండా చూడాలని ఓట్లు తొలగించిన వారి కుట్రలు ఫలించకూడదన్నారు. ఇవాళ హైదరాబాద్ లోని కొమురం భీమ్ ఆదివాసీ భవన్ లో జరిగిన మైనారిటీస్ ఎక్సలెన్స్ సమ్మిట్‌లో పాల్గొని మాట్లాడారు. ప్రతి పోలింగ్ బూత్‌లో ఉన్న ప్రతి ఒక్కరు ఒక్కో రేవంత్ రెడ్డిలా మారి రాబోయే పది రోజులు పని చేయాలన్నారు. గుజరాత్ నుంచి వస్తున్న వారిని అడ్డుకునేందుకు, ఈ రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు నడుము బిగించాలని పిలుపునిచ్చారు. ఓటర్ల పేర్లు రాయడంలో ఎలాంటి తప్పులు జరగవద్దని, చిన్న చిన్న తప్పులతో ఓట్లు పోయే పరిస్థితి రాకూడదన్నారు. బీఎల్ఓ పని ఎలా ఉన్నా మీరంతా బీఎల్ఏగా మారి అర్హులైన వాళ్ల ఓట్లు పోకుండా చూడాలన్నారు.

**హిందూ, ముస్లింలు రెండు కళ్లలాంటి వారు:**

కాంగ్రెస్ ఉన్నంత కాలం దేశంలో సెక్యులర్ వర్గాలకు మనుగడ ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నిజమైన సెక్యూలర్ పార్టీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. లౌకిక వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పోరాడుతుందని చెప్పారు. కాంగ్రెస్ ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించిందని ఈ రిజర్వేషన్లను రద్దు చేసేందుకు చాలా మంది ప్రయత్నాలు చేశారని మోడీ, అమిత్ షా కూడా ఈ రిజర్వేషన్లు రద్దు చేయలేకపోయారని అన్నారు. మాకు హిందూ, ముస్లింలు రెండు కళ్లలాంటి వారు అని చెప్పారు.

**మేమొచ్చాక టీజీపీఎస్సీ ప్రక్షాళన:**

గత ప్రభుత్వం గ్రూప్-1 పరీక్షలు కూడా నిర్వహించలేకపోయిందని, గతంలో ఓ ఆర్ఎంపీ డాక్టర్ ను టీజీపీఎస్సీ సభ్యులుగా నియమించారని దుయ్యబట్టారు. మేము వచ్చాక టీజీపీఎస్సీని పూర్తిగా ప్రక్షాళన చేశామని యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీని బలోపేతం చేశామన్నారు. ఓరిటైర్డ్ డీజీపీని టీడీపీఎస్సీ కి చైర్మన్‌గా నియమించి ఎంతో పారదర్శకంగా గ్రూప్-1 పరీక్షలు నిర్వహించామన్నారు. గ్రూప్1 పరీక్షలు రద్దు చేయించాలని సుప్రీంకోర్టు వరకు వెళ్లారు. కానీ మంచి న్యాయవాదులను నియమించి మా వాదనలు వినిపించామన్నారు. నిబంధనలన్నీ పక్కన పెట్టి నిఖత్ జరీన్ కు గ్రూప్-1 ఉద్యోగం, క్రికెటర్ సిరాజ్ కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామన్నారు.



# కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు నిర్వహిస్తాం

**వెల్గటూర్,ఫ్లాష్ ఇండియా :** ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. కని విని ఎరుగని రీతిలో స్వామివారి క్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం చేశామని, త్వరలో చేపట్టనున్న అభివృద్ధి పనులతో ధర్మపురి పట్టణ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని అన్నారు. ధర్మపురి పట్టణంలోని 15వ వార్డులో అంబేద్కర్ భవన నిర్మాణ పనులను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ధర్మపురి పట్టణంలోని వివిధ కుల సంఘాల భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించినట్లు తెలిపారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా అంబేద్కర్ భవనాన్ని నిర్మిస్తున్నామని మంత్రి వివరించారు. ఇందులో భాగంగా గ్రౌండ్ ఫ్లోర్‌లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడంతో పాటు మరో రెండు అంతస్తుల్లో విద్యార్థుల చదువుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ధర్మపురి క్షేత్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి పేర్కొన్నారు. గోదావరి పుష్కరాల కోసం ప్రభుత్వం రూ.117 కోట్లు కేటాయించగా, అందులో ధర్మపురిలో రూ.37 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. వీటితో పాటు టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.15 కోట్లు, అమృత్ పథకం ద్వారా మరిన్ని నిధులు సాధించి ధర్మపురిలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని చెప్పారు. ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో ధర్మపురి క్షేత్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, రానున్న రోజుల్లో ధర్మపురి రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని మంత్రి అభిప్రాయపడ్డారు. మంత్రి వెంట ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# 'అడ్వాన్స్ టిప్' విధానానికి కేంద్రం చెక్

**న్యూ ఢిల్లీ :** ఓలా, ఉబర్, ర్యాపిడో వంటి యాప్స్ ఓపెన్ చేయగానే 'అడ్వాన్స్ టిప్ ఇవ్వండి.. మీ ప్రయాణం వేగంగా ఖాయమవుతుంది' అని చూపే నోటిఫికేషన్లు మీకు ఎప్పుడైనా కనిపించాయా? డ్రైవర్ త్వరగా రావాలన్నా, రైడ్ క్యాన్సిల్ అవ్వకుండా ఉండాలన్నా ముందే కాస్త ఎక్కువ డబ్బులు ఇచ్చుకోవాలనే వాతావరణాన్ని సృష్టిస్తున్న ఈ ప్రీ-టిప్పింగ్ పద్ధతికి కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ చెక్ పెట్టింది. ప్రయాణం పూర్తి కాకముందే ప్రయాణికుల నుంచి టిప్స్ అడిగే ఎలాంటి ఫీచర్లను అయినా యాప్స్ నుంచి తక్షణమే తొలగించాలని అన్ని రవాణా అగ్రిగేటర్లను ఆదేశించింది. ఇలా ముందే టిప్ అడగడం వల్ల ప్రయాణికుల నిర్ణయాలు ప్రభావితం అవుతాయని, అదనంగా డబ్బులు చెల్లిస్తేనే మెరుగైన సేవలు అందుతాయనే తప్పుడు భావన వారిలో కలుగుతుందని మంత్రిత్వ శాఖ సీరియస్‌గా పేర్కొంది. మోటార్ వాహనాల అగ్రిగేటర్ గైడ్‌లైన్స్, 2025లోని క్లాజ్ 14.15 ప్రకారం టిప్ అనేది పూర్తిగా ప్రయాణికుడి స్వచ్ఛంద నిర్ణయం మాత్రమేనని స్పష్టం చేసింది. బుకింగ్ సమయంలో కానీ, ప్రయాణం ప్రారంభం కావడానికి ముందు కానీ లేదా ప్రయాణం జరుగుతున్న సమయంలో కానీ టిప్ అడిగేందుకు వీల్లేదని తెలిపింది. ప్రయాణం విజయవంతంగా పూర్తయిన తర్వాత మాత్రమే ఈ ఆప్షన్‌ను ప్రయాణికులకు చూపించాలని కేంద్రం తేల్చిచెప్పింది. ఇటీవల కొన్ని రైడ్ యాప్‌లలో "అడ్వాన్స్ టిప్", "చూజ్ యాన్ యాడ్-ఆన్" పేరుతో ప్రత్యేక మెసేజ్‌లు వస్తున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ముందే టిప్ ఇస్తే డ్రైవర్ త్వరగా రైడ్‌ను అంగీకరిస్తారని ఆశ చూపే ఈ తరహా నోటిఫికేషన్ల లొసుగులను అరికట్టడానికే ప్రభుత్వం మంగళవారం ఈ కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. క్యాబ్ బుకింగ్, డ్రైవర్ కేటాయింపు, వేచి ఉండే సమయం లేదా సేవా ప్రమాణాలను ప్రభావితం చేసేలా ప్రయాణికుల నుంచి అదనపు డబ్బులు గుంజే ఎలాంటి ఫీచర్లు, సందేశాలు, ఆప్షన్లు యాప్‌లలో ఉండకూడదని ఆంక్షలు విధించింది. దీంతో పాటు ప్రయాణికులు ఇచ్చే టిప్ మొత్తం నేరుగా డ్రైవర్ ఖాతాకే వెళ్లాలని, అందులో అగ్రిగేటర్ సంస్థలు ఎలాంటి కమిషన్ లేదా కోతలు విధించకూడదని స్పష్టం చేసింది. వినియోగదారులను మోసం చేసేలా, వారిని భ్రమలకు గురిచేసేలా ఉండే టిప్పింగ్ విధానాలు 'వినియోగదారుల పరిరక్షణ చట్టం, 2019' నియమాలకు విరుద్ధమని హెచ్చరించింది. అందువల్ల ఆటో, క్యాబ్ అగ్రిగేటర్లందరూ వెంటనే తమ మొబైల్ యాప్‌లను, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను సమీక్షించుకుని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఫీచర్లను తక్షణమే తొలగించాలని కేంద్ర మంత్రిత్వ శాఖ ఆదేశించింది.

# అనుమతుల రద్దు కుట్రను అడ్డుకోవాలి



**ఎల్లారెడ్డిపేట,ఫ్లాష్ ఇండియా :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య నివాసంలో కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 18న హైదరాబాద్‌లో జరగనున్న గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ) 18వ సమావేశం ఎజెండా నుంచి తెలంగాణ ప్రాజెక్టుల అనుమతుల రద్దుకు సంబంధించిన అంశాన్ని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని పలు ప్రాజెక్టుల అనుమతులను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించడం, ఆ అంశాన్ని జీఆర్ఎంబీ సమావేశం ఎజెండాలో చేర్చడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని వినోద్‌కుమార్ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రాజెక్టులకు సాధించిన చట్టబద్ధమైన అనుమతులను రద్దు చేయాలని కోరడం, ఆ అంశాన్ని జీఆర్ఎంబీ ఎజెండాలో చేర్చడం పూర్తిగా సరికాదన్నారు. ప్రాజెక్టుల అనుమతులు రద్దు చేస్తే తెలంగాణ రైతాంగం, సాగునీటి రంగం, రాష్ట్ర భవిష్యత్‌పై తీవ్ర ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. తెలంగాణకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఈ అంశంపై పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయడం లేదని వినోద్‌కుమార్ ప్రశ్నించారు. తెలంగాణ ప్రాజెక్టుల అనుమతుల రద్దుకు ప్రతిపాదనలు వస్తున్న సమయంలో రాష్ట్ర ఎంపీలు మౌనం వహించడం బాధాకరమన్నారు. తెలంగాణ ఎంపీలందరూ వెంటనే ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి, తెలంగాణ ప్రాజెక్టుల అనుమతుల రద్దు అంశాన్ని జీఆర్ఎంబీ ఎజెండా నుంచి తొలగించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ వేదికగా కూడా ఈ అంశంపై తెలంగాణ తరఫున గట్టిగా పోరాడాలని కోరారు.

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిపై విమర్శలు**

జీఆర్ఎంబీ సమావేశాన్ని బీఆర్ఎస్ పార్టీ బహిష్కరించాలని కోరుతోందంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వినోద్‌కుమార్ విమర్శించారు. జీఆర్ఎంబీ సమావేశాన్ని బహిష్కరించాలన్నది బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ కాదని, తెలంగాణ ప్రాజెక్టుల అనుమతుల రద్దుకు సంబంధించిన అంశాన్ని మాత్రమే సమావేశం ఎజెండా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రయోజనాలకు సంబంధించిన కీలకమైన అంశాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేయకుండా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. ఒకవేళ తెలంగాణ ప్రాజెక్టుల అనుమతులను రద్దు చేస్తే రాష్ట్రంలో తీవ్ర విపత్కర పరిస్థితులు తలెత్తే ప్రమాదం ఉందని వినోద్‌కుమార్ హెచ్చరించారు. ఈ నెల 18వ తేదీలోగా తెలంగాణ ప్రాజెక్టుల అనుమతుల పునఃపరిశీలన, రద్దుకు సంబంధించిన ప్రతిపాదనలను ఉపసంహరించడంతో పాటు, తెలంగాణ ప్రాజెక్టుల అనుమతుల రద్దు అంశాన్ని జీఆర్ఎంబీ సమావేశం ఎజెండా నుంచి తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మాజీ రాష్ట్ర చైర్మన్ గూడూరి ప్రవీణ్, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, సర్పంచ్ నర్సింహులు, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, రాజిరెడ్డి, నర్సింహారెడ్డి, కిషన్, జక్కుల నాగరాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# నిరూపిస్తే రాజకీయం వదిలేస్తా

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** ఇటీవల తాను చేసిన వ్యాఖ్యల్లో ఎలాంటి రాజకీయం దురుద్దేశ్యం లేదని.. బుద్ధిహీనులు నాకు స్వార్థం ఉందని మాట్లాడుతున్నారని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. గురువారం కామారెడ్డి జిల్లా వర్ని మండలంలో పర్యటించి, జాకోరా గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల తాను చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. తనకు స్వార్థం ఉందని నిరూపిస్తే రాజకీయాలు వదులుకుంటానన్నారు. "నా మాటల వెనుక రాజకీయం, రహస్యం లేదు. నేను డబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తిని కాదు. నాకు ఎలాంటి స్వార్థం లేదు. ప్రజల కోసమే నా జీవితం. అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రికి మద్దతు తెలిపాను. అన్నం పెట్టిన వాళ్లను మర్చిపోతే పుట్టగతులుండవు. కేసీఆర్ చేసిండు కాబట్టే చేసిండు అని చెప్పాను. రేవంత్ రెడ్డి ఇచ్చినవి కూడా చెబుతాను. ఉన్నది ఉన్నట్లు చెప్పడం నా నైజం. పోరాటం చేస్తా తప్ప, తల వంచే రాజకీయం చేయను. నా ప్రజల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏమైనా చేస్తాను. ఎమ్మెల్యేకు ప్రభుత్వ సహకారం కావాలి. ప్రభుత్వ సహకారం లేకుంటే ఏమి చేయలేం." అని వ్యాఖ్యానించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్ వద్దకు వెళ్లి కండువా కప్పుకొన్నట్లు ఇటీవల మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆరు నెలల్లో పెండింగ్ బిల్లులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని.. సగం నిధులు మాత్రమే ఇచ్చారన్నారు. కామారెడ్డి జిల్లా బీర్కూరులో కార్యకర్తలతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పోచారం ఈ వ్యాఖ్యలు చేశారు. బిల్లులు పెండింగ్‌లో ఉండటం వల్ల గుత్తేదారులు పనులు ఆపేశారని.. నవంబర్‌లో ఫిరాయింపు ఎమ్మెల్యేల భేటీ నిర్వహించారమన్నారు. ఆ సమావేశంలో సీఎం రేవంత్‌ను సూటిగా ప్రశ్నించినట్లు తెలిపారు. సీఎం చెప్పినట్లుగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి నిధులు మంజూరు చేయలేదని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలోనే నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని స్పష్టం చేశారు. ఈ వ్యాక్యలపై ఒక్కసారిగా రాజకీయ దుమారం రేగింది. దీంతో మరోసారి ఈ వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చారు.

## సంపాదకీయం




# పార్లమెంట్ దారెటు?

పార్లమెంట్ మాన్‌సూన్ సెషన్లో డెడ్‌లాక్ కొనసాగుతోంది. సెషన్ మరో 48 గంటల్లో ముగుస్తున్నా.. ఇంతవరకూ కీలక బిల్లుల సంగతి తేలలేదు. మొన్నటిదాకా మంత్రులు సమాధానం చెప్పాలన్న ప్రతిపక్షం.. ఇప్పుడు ప్రభుత్వం ఓకే చెప్పాక కొత్తగా రాజీనామా రాగం ఎత్తుకుంది. సభ లోపల విపక్షాలు ఆందోళన చేస్తుంటే.. బయట అధికార పక్షం నిరసన ర్యాలీలు తీస్తోంది. ఏతావాతా అధికార, విపక్షాల మధ్య సభ నడిచే విషయంలో ఏకాభిప్రాయం అయితే కుదరడటం లేదు. పార్లమెంట్ మాన్‌సూన్ సెషన్ ఎటూ తేలకుండా ముగిసేలా ఉంది. ప్రభుత్వం ఓ అజెండా అనుకుంది. అందుకోసం కొన్ని నెలలుగా కసరత్తు చేసింది. కానీ సర్కారు అనుకున్న అజెండాను విపక్షం అడ్డుకుంటోంది. ఏకంగా మంత్రుల రాజీనామాకు పట్టుబడుతోంది.గత నెల ఇరవయ్యో తేదీన మొదలైన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు తొలి రోజు నుంచీ ఇప్పటివరకూ రభసకు కేరాఫ్ అడ్రస్‌గా మారాయి. నిజానికి సెషన్ ప్రారంభానికి ముందు.. అధికార పక్షం.. ఎంపీల బలం పెంచుకుని ఏ బిల్లు పెట్టినా నెగ్గించుకోగలననే ధీమాను ప్రదర్శించింది. ఆ ఉద్దేశంతోనే కీలకమైన డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లుల్ని మరోసారి సభ ముందుకు తేవాలని గట్టిగా నిర్ణయించుకుంది. తద్వారా జమిలికి మార్గం సుగమం చేసుకుంటామని కూడా బీజేపీలో అంతర్గత చర్చలు జరిగాయి. కానీ పార్లమెంట్ మాన్‌సూన్ సెషన్ తొలిరోజే.. విద్యార్థుల పార్లమెంట్ ముట్టడి రసాభాసగా మారటం.. దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా నిరసనకారులకు భయపడి పార్లమెంట్ గేట్లు మూయాల్సి వచ్చింది. చివరకు పార్లమెంట్ లోపల నుంచి పోలీసులు విద్యార్థులపై తుపాకులు ఎక్కుపెట్టాల్సి వచ్చింది. ఆ సందర్భంగా విద్యార్థులపై జరిగిన లాఠీఛార్జ్.. మొత్తం పార్లమెంట్ సెషన్ అజెండానే పూర్తిగా డిస్టర్బ్ చేసింది. విద్యార్థులకు తీవ్ర గాయాలు కావడంతో.. దేశమంతా అట్టుడికిపోయింది. దీంతో సభ లోపల కూడా విపక్షాలు లాఠీఛార్జ్ అంశాన్ని ఎత్తుకుని.. ప్రభుత్వం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశాయి. అనూహ్యంగా జరిగిన పరిణామంతో దిక్కుతోచని అధికార పక్షం.. కొద్దిరోజుల తర్వాత ఈ వేడి చల్లారుతుందని తప్పుడు అంచనా వేసింది. కానీ సభలో తనను మాట్లాడనివ్వలేదన్న రాహుల్ గాంధీ ఆరోపణలతో..రాజకీయ వేడి మరింతగా రాజుకుంది. పార్లమెంట్ బయట ఆందోళనలతో విద్యార్థులు ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయిస్తే.. సభ లోపల నిరసనలతో మొదట అమిత్ షా సమాధానం కోసం డిమాండ్ చేసిన విపక్షం.. తర్వాత రాజీనామా డిమాండ్ ఎత్తుకుని కేంద్రానికి షాకిచ్చింది. చివరకు సభ కార్యకలాపాలు పూర్తిస్థాయిలో స్తంభించాయి. పార్లమెంట్ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు నిరంతర సంప్రదింపుల తర్వాత కూడా విపక్షం ఎక్కడా మెట్టు దిగలేదు. విపక్షం ఏ స్థాయిలో సభను స్తంభింపజేసిందంటే.. సాధారణ బిల్లులు ప్రవేశపెట్టడం కూడా కష్టసాధ్యమైన దుస్థితి. ఆ నిరసనలు, గందరగోళం మధ్యే కొన్ని బిల్లుల్ని అధికార పక్షం మూజువాణి ఓటుతో గట్టెక్కించుకుంది. కానీ ఆ సందర్భంగా ప్రతిపక్షాల ప్రతిఘటన చూశాక.. ఇక కీలక బిల్లుల జోలికి వెళ్లడానికి సాహసించలేకపోయింది. అప్పటికీ డీలిమిటేషన్ గురించి విపక్షాలతో రోజువారీ సంప్రదింపులు జరిపినా..ఎక్కడా రాజీ కుదరలేదు. ఈ పరిస్థితుల్లో అమిత్‌షా సభకు వచ్చి సమాధానం ఇస్తారని కేంద్రం ప్రకటన చేసింది. అప్పటికీ విపక్షాలు శాంతించలేదు. సభ అదుపులోకి రాలేదు. అమిత్ షా ప్రసంగం అక్కర్లేదు.. సూటి ప్రశ్నలకు సమాధానం కావాలన్న రాహుల్.. రాజీనామా డిమాండ్‌ను మరోసారి తెరపైకి తెచ్చారు. ఈలోగా మాన్‌సూన్ సెషన్ ముగింపు దగ్గరపడింది.ఇప్పుడు కేవలం 48 గంటల సమయం ఉంది. ఈ స్థితిలో.. ఇంతవరకూ డెడ్‌లాక్ వీడని సమయంలో.. విపక్షం రాజీకి ఒప్పుకోని సందర్భంలో.. కీలక బిల్లులు ప్రస్తుతానికి అటకెక్కినట్టేననే వాదన వినిపిస్తోంది. పన్నెండేళ్లుగా అధికార పక్షం ట్రాప్‌లో పడి సభలో తాము అనుకున్నట్టుగా వ్యవహారం చేయలేకపోయిన విపక్షాలు.. ఈసారి మాన్‌సూన్ సెషన్లో మాత్రం జూలు విదిల్చాయి. విద్యార్థుల ఉద్యమం, లాఠీఛార్జ్‌ని అడ్వాంటేజ్‌గా తీసుకుని అధికార పక్షాన్ని చేష్టలుడిగేలా చేశాయి. సరే రాజ్యసభలో అంటే విపక్షాలకూ తగిన సంఖ్యా బలం ఉంది. కానీ లోక్‌సభలో గుప్పెడు మంది సభ్యులతోనే విపక్షం చేసిన రభస అంతా ఇంతా కాదు. ఇంతకాలం సభలో సంఖ్యాబలం లేకుండా ఏం చేయగలం అని రొటీన్ డైలాగ్ చెప్పిన విపక్షం.. ఇప్పుడు మాత్రం అదే సంఖ్యాబలంతో ఎక్కువ సంఖ్యలో ఎంపీలున్న అధికారపక్షంతో ఢీ అంటే ఢీ అని తలపడింది. అంతేకాదు చివరకు ఆధిక్యతను ప్రదర్శించింది. విపక్షం దూకుడు చూసి.. కొందరు అధికార పక్ష ఎంపీలు కూడా అనుమానపడ్డారు. ఇన్నాళ్లూ లేని పోరాటపటిమ హఠాత్తుగా ఎక్కడ్నుంచి వచ్చిందని ఆశ్చర్యపోయారు.మొత్తం మీద ఇంతకాలం ఏకపక్షంగా నడిచిన పార్లమెంట్.. ఇప్పుడు విపక్షాల మరో కోణం కూడా చూసింది. సభలో తాము చెప్పిందే నడుస్తుందనే అతివిశ్వాసంతో ఉన్న అధికారపక్షం.. అనుకోకుండా తిరగబడిన పరిస్థితుల్ని చూసి.. తక్షణ కర్తవ్యం ఏమిటా అని ఆలోచనలో పడింది. అంతేకాదు ఇంకా రెండున్నరేళ్ల పదవీకాలంలో పార్లమెంట్‌లో ఎలా వ్యవహరించాలో కొత్త వ్యూహరచన చేయక తప్పని స్థితిలో పడింది. అంతేకాదు ఇకపై గతంలో మాదిరిగా పార్లమెంట్ అజెండాను ఏకపక్షంగా డిసైడ్ చేసే.. ఏ బిల్లైనా ఆమోదించుకోగలిగే పరిస్థితులు లేనట్టే. ఇకపై ప్రతి సెషన్‌కు ముందూ విపక్షాలతో సంప్రదింపులు తప్పక జరపాల్సిన పరిస్థితి వచ్చింది. ఇక బిల్లు ఆమోదం కాదు కదా.. కనీసం ప్రవేశపెట్టాలన్నా ముందే విపక్షానికి సమాచారం ఇవ్వాల్సిన అగత్యం ఏర్పడింది. కాదూ కూడదని మొండిగా ముందుకెళ్తే భంగపాటు తప్పదనేది ఇప్పటికే తేలిన విషయం. అందుకే మళ్లీ మళ్లీ అవమానపడటానికి అధికార పక్షం ఇష్టపడటం లేదు. లేనిపోని ఇగోలకు పోయి బోర్లాపడే కంటే.. విపక్షాలతో సంప్రదింపులు జరిపి సావకాశంగా బిల్లుల ఆమోదమే గౌరవప్రదమనే అభిప్రాయానికి వచ్చినట్టుగా కనిపిస్తోంది.అంతేకాదు మొన్నటిదాకా పార్లమెంట్‌లో అధికార పక్షం ఓవర్ డామినేషన్ చూసిన దేశ ప్రజలకు కూడా ఈ మాన్‌సూన్ సెషన్ కాస్త రిలీఫ్ ఇచ్చింది. అదే సమయంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో సంఖ్యాబలం కంటే వ్యూహాలు ఎలా ఆధిక్యతను తెచ్చిపెడతాయో కళ్లకు కట్టినట్టు చూపించింది. చాలాకాలం తర్వాత సభలో తక్కువ మంది ఎంపీల మాట నెగ్గింది. అధికార పక్షానికి ఎంతమంది ఎంపీలున్నా.. కీలకమైన నైతిక బలం లోపిస్తే ఏం జరుగుతుందో చెప్పటానికి మాన్‌సూన్ సెషన్ తిరుగులేని ఉదాహరణ. మోడీ హయాంలో చెట్టుకో పుట్టగా చెదిరిన ప్రతిపక్షం.. గత బడ్జెట్ సెషన్లోనే ఏకతాటిపైకి వచ్చినా.. మాన్‌సూన్ సెషన్లో నైతిక బలాన్ని కూడా పెంచుకుని.. ఎక్కడలేని ఆత్మవిశ్వాసంతో తొణికిసలాడుతోంది. ఇకపై పార్లమెంట్‌లో తాము చెప్పిందే జరుగుతుందని ఇండియా కూటమి ఎంపీలు సగర్వంగా ప్రకటనలు చేస్తున్నారు. అపర చాణక్యుడ్ని తోక ముడిచేలా చేశామని గేలిచేస్తున్నారు. మొత్తం మీద పార్లమెంట్‌లో బళ్లు ఓడలు.. ఓడలు బళ్లు అయిన వైనం.. దేశ ప్రజలందరికీ ప్రత్యక్ష అనుభవంలోకి వచ్చింది.

# వైద్య హక్కుల అమలులో ఎందుకు వెనుకడుగు?

తెలంగాణలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సంక్షేమం పేరుతో అమలు చేస్తున్న హెల్త్ స్కీమ్ ఇప్పుడు ప్రభుత్వ పరిపాలనా సామర్థ్యానికే ప్రశ్నార్థకంగా మారుతోంది. ఉద్యోగుల జీతాల నుంచి హెల్త్ స్కీమ్ కోసం నెలనెలా 1.5 శాతం బేసిక్ పే కోత విధిస్తున్న ప్రభుత్వం.. అదే ఉద్యోగులకు అవసరమైన సమయంలో వైద్య సేవలు అందించడంలో ఎందుకు విఫలమవుతోంది? జీతం నుంచి వాటా తీసుకోవడంలో ప్రభుత్వానికి ఉన్న స్పష్టత, ఆ వాటాకు ప్రతిఫలంగా వైద్య సేవలు అందించడంలో ఎందుకు కనిపించడం లేదు? అన్న ప్రశ్నలు ఉద్యోగ వర్గాల్లో తీవ్రంగా వినిపిస్తున్నాయి.బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్ చేసిన వ్యాఖ్యలు ఈ సమస్యను మరోసారి రాజకీయ చర్చకు తీసుకొచ్చాయి. హెల్త్ కార్డులు డౌన్‌లోడ్ కాకపోవడం, ప్రైవేటు-కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు అందకపోవడం, మరోవైపు మే, జూన్, జూలై నెలల్లో జీతాల నుంచి కోత విధించడం ఉద్యోగుల అసంతృప్తిని మరింత పెంచుతున్న అంశాలుగా ఆయన ప్రస్తావించారు.ఇక్కడ అసలు సమస్య కేవలం ఒక హెల్త్ కార్డు డౌన్‌లోడ్ కాకపోవడమే కాదు. ఇది ప్రభుత్వం-ఉద్యోగి మధ్య ఉన్న పరస్పర బాధ్యతకు సంబంధించిన ప్రశ్న. ఉద్యోగి తన జీతం నుంచి ప్రభుత్వం నిర్ణయించిన మొత్తాన్ని చెల్లిస్తున్నప్పుడు, అత్యవసర వైద్యం అవసరమైన సమయంలో ప్రభుత్వం కూడా తన వంతు బాధ్యతను నిర్వర్తించాలి. ఒక పక్షం తన బాధ్యతను నిరంతరం నిర్వర్తిస్తూ, మరో పక్షం మాత్రం సేవలను అందించడంలో ఆలస్యం చేస్తే ఆ వ్యవస్థపై నమ్మకం దెబ్బతినడం సహజం.

### జీతం కోతకు వేగం.. సేవల అమలుకు ఎందుకు ఆలస్యం?

ఉద్యోగుల నుంచి డబ్బు మినహాయించడం ఒక పరిపాలనా ప్రక్రియ. కానీ ఆ డబ్బుకు ప్రతిఫలంగా వైద్య రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత. అందుకే ఉద్యోగులు అడుగుతున్న ప్రశ్నకు ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది."చికిత్సలు అందించలేకపోతున్నప్పుడు జీతాల నుంచి కోత ఎందుకు?" అనేది ఉద్యోగుల వాదనలోని ప్రధాన అంశం. ఈ ప్రశ్నకు కేవలం సాంకేతిక సమస్యలు, కార్డుల జారీ ప్రక్రియ, ఆసుపత్రులతో ఒప్పందాల అంశాలను కారణాలుగా చూపడం సరిపోదు. ప్రభుత్వం నిర్ణయించిన పథకం ఎందుకు సక్రమంగా పనిచేయడం లేదో ప్రజలకు, ముఖ్యంగా ఉద్యోగులకు వివరించాలి.ప్రభుత్వ ఉద్యోగులు కేవలం జీతం తీసుకునే వర్గం కాదు. ప్రభుత్వ విధానాలను క్షేత్రస్థాయిలో అమలు చేసే ప్రధాన వ్యవస్థ. విద్య, ఆరోగ్యం, రెవెన్యూ, పోలీస్, సంక్షేమం, పరిపాలన వంటి ప్రతి రంగంలో ప్రభుత్వ యంత్రాంగాన్ని నడిపేది ఉద్యోగులే. అలాంటి వర్గంలోనే ఒక సంక్షేమ పథకంపై అసంతృప్తి పెరగడం పరిపాలనా వ్యవస్థకు హెచ్చరికగా చూడాలి.

### ఇది ఉద్యోగుల సమస్య మాత్రమే కాదు.. ప్రభుత్వ విశ్వసనీయత సమస్య

రాజకీయంగా చూస్తే హెల్త్ స్కీమ్ వివాదం మరింత ప్రాధాన్యం సంతరించుకుంటుంది. అధికారంలో ఉన్న ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం, పరిపాలనా సంస్కరణలు, ప్రజా సేవల మెరుగుదల గురించి మాట్లాడుతున్న సమయంలో.. ఉద్యోగులు తమ ప్రాథమిక వైద్య భద్రత కోసం ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడితే అది ప్రభుత్వ ప్రతిష్టకు ఇబ్బందికరమే.ప్రభుత్వ ఉద్యోగుల నుంచి మినహాయించే ప్రతి రూపాయికి ఒక సేవా హామీ ఉండాలి. అది కేవలం ప్రభుత్వ ఉత్తర్వులో ఉండే హామీ కాకుండా, అవసరమైన సమయంలో ఆసుపత్రి తలుపుల దగ్గర అమలయ్యే హామీ కావాలి.ఇదే సమయంలో ఉద్యోగ సంఘాల పాత్ర కూడా ప్రశ్నార్థకంగా మారుతోంది. హెల్త్ స్కీమ్ కమిటీల్లో సభ్యులుగా ఉన్న వివిధ సంఘాల నాయకులు ఈ సమస్యపై ఎందుకు బలంగా స్పందించడం లేదన్న ప్రశ్న కూడా దశరథ నాయక్ లేవనెత్తారు. ఉద్యోగుల సమస్యలపై సంఘాలు ప్రభుత్వంతో చర్చలు జరపడం, పరిష్కారం కోసం ఒత్తిడి తీసుకురావడం వారి ప్రాథమిక బాధ్యత. ఉద్యోగుల జీతం నుంచి కోత పడుతున్నప్పుడు సంఘాలు స్పందించకపోతే, వాటి ప్రాతినిధ్యంపై కూడా సహజంగానే ప్రశ్నలు వస్తాయి.

### ప్రభుత్వం చేయాల్సింది ఏమిటి?

ప్రభుత్వం ఈ వివాదాన్ని ఉద్యోగ సంఘాల మధ్య ఉన్న సాధారణ సమస్యగా కాకుండా, పరిపాలనా అత్యవసర అంశంగా పరిగణించాలి. ముందుగా హెల్త్ కార్డుల జారీ, డౌన్‌లోడ్ సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలి. రెండోది, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు చికిత్స పొందేందుకు అవసరమైన ఆసుపత్రుల నెట్‌వర్క్‌ను స్పష్టంగా ప్రకటించాలి. మూడోది, ఆసుపత్రులతో ఒప్పందాల పరిస్థితిపై పారదర్శక సమాచారాన్ని అందించాలి.అత్యంత ముఖ్యంగా.. వైద్య సేవలు అందని కాలానికి ఉద్యోగుల నుంచి మినహాయించిన మొత్తంపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి. ఇప్పటికే మే, జూన్, జూలై నెలల్లో కోత విధించిన మొత్తాలను తిరిగి జమ చేయాలన్న డిమాండ్‌పై ప్రభుత్వం అధికారికంగా స్పందించాలి.

### రాజకీయంగా ఇది చిన్న విషయం కాదు

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు సంఖ్యాపరంగా పెద్ద వర్గం. వారి కుటుంబాలు కూడా ఈ సమస్యతో ప్రత్యక్షంగా ప్రభావితమవుతాయి. అందువల్ల ఒక హెల్త్ స్కీమ్‌లోని లోపం క్రమంగా విస్తృతమైన ఉద్యోగ వ్యతిరేకతకు కారణమయ్యే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఎన్నికల రాజకీయాల్లో ఉద్యోగుల అసంతృప్తి ఏ స్థాయిలో ప్రభావం చూపుతుందో తెలంగాణ రాజకీయ చరిత్ర ఇప్పటికే పలుమార్లు చూపించింది.అందుకే ప్రభుత్వం ఈ అంశాన్ని "సాంకేతిక సమస్య"గా తీసుకుని కాలయాపన చేయకుండా, "ఉద్యోగుల హక్కు"గా చూడాల్సిన అవసరం ఉంది. ఉద్యోగి జీతం నుంచి కోత విధించడం ప్రభుత్వానికి హక్కు అయితే, ఆ కోతకు ప్రతిఫలంగా వైద్య భద్రత కల్పించడం ఉద్యోగికి హక్కు.చివరికి ప్రశ్న ఒక్కటే జీతంలో కోత విధించడంలో ప్రభుత్వం క్రమశిక్షణ చూపగలిగితే, అదే ఉద్యోగికి చికిత్స అందించడంలో ఎందుకు క్రమశిక్షణ చూపలేకపోతోంది? ఈ ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిందే. ఎందుకంటే ఇది కేవలం హెల్త్ కార్డు సమస్య కాదు. ఇది ప్రభుత్వ హామీకి, ఉద్యోగి నమ్మకానికి మధ్య ఉన్న ఒప్పందం. ఆ ఒప్పందం బలహీనపడితే దాని రాజకీయ ప్రభావం కూడా తప్పదు.

# పాలించే 'ప్రభువు' కాదు కలిసి పనిచేసే 'గుంపు మేస్త్రీ'!



తెలంగాణ సమాజంలో దశాబ్దాలుగా అధికారం అంటే 'పాలించడం' అనీ, నాయకుడు అంటే 'ప్రభువు' అనే భావజాలం బలంగా నాటుకుపోయింది. ఈ నేపథ్యంలో, ప్రజల్లోంచి వచ్చిన నాయకుడు, తెలంగాణ మట్టి వాసన తెలిసిన పోరాట యోధుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా తనను తాను 'గుంపు మేస్త్రీ'గా అభివర్ణించుకోవడం కొందరికి కొత్తగా, మరికొందరికి ఆశ్చర్యంగా అనిపించింది. దశాబ్దాల రాజకీయ భాషకు భిన్నంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్న తీరు, స్పందిస్తున్న తీరు, ప్రజలను కలుపుకుపోతున్న తీరు సామాన్యులకు చేరువయ్యింది. తన సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి రోజు నుంచి ప్రజల అవసరాలే కేంద్రంగా ప్రజోపయోగ, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ జననాయకుడిగా నిరూపించుకున్నారు రేవంత్‌రెడ్డి.ఆయన వ్యాఖ్యలను ఆసరాగా చేసుకుని కొందరు ప్రతిపక్ష నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని 'గుంపు మేస్త్రీ' అని సంబోధిస్తూ ఆ పదాన్ని అవహేళన చేస్తున్నారు. శ్రమించి పైకొచ్చిన నాయకుడిని, జనంలోంచి ఎదిగిన నేతను అలా హేళన చేయడం వారి రాజకీయ దివాళాకోరుతనానికి, దొరతనపు అహంకారానికి, గడీల మనస్తత్వానికి నిదర్శనం.దొరతనంతో ప్రజలను ఏలాలనుకునే అహంకారపు విధానాలకు కాలం చెల్లిందనీ, ప్రజల కష్టాల్లో తోడూ నీడై నిలుస్తూ, శ్రమనే అభివృద్ధికి మూలాధారంగా భావిస్తూ, ప్రజా చైతన్యాన్ని సన్మార్గంలో నడిపించే 'గుంపు మేస్త్రీ' భావజాలమే తెలంగాణ స్వేద సంస్కృతికి, ప్రజాస్వామ్య రక్షణకు నిజమైన ప్రతీక అనీ తెలంగాణ సమాజం భావించింది. ఇది చరిత్రలో ఎన్నోసార్లు నిరూపితమైంది కూడా. మన తెలంగాణ గడ్డ శ్రమకు, స్వేదానికి పట్టంగట్టే నేల. ఇక్కడ కోటలు, రాచరికాలు నిలబడలేదు. చెమట చుక్కల పునాదులపై నిర్మించబడే సమాజమే నిలబడింది.ఒక భవనాన్ని నిర్మించడానికి ఇటుకలు పేర్చే కూలీల నుంచి సిమెంట్ కలిపే పనివారి వరకు అందరినీ సమన్వయం చేస్తూ, సరైన దిశానిర్దేశం చేసి నిర్మాణాన్ని పూర్తిచేసే బాధ్యత మేస్త్రీదే. అందుకే మేస్త్రీ అనేది కేవలం ఒక వృత్తిని సూచించే పదం కాదు. సమష్టి శక్తిని ఒకే లక్ష్యం వైపు నడిపించే నాయకత్వానికి, శ్రమ సంస్కృతికి ప్రతీక. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనను తాను 'గుంపు మేస్త్రీ'గా అభివర్ణించుకోవడం వెనుక ఇదే భావన ఉంది. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో తాను ఒక ప్రధాన శ్రామికుడినే తప్ప ప్రభువును కాదని ఆయన పలు సందర్భాల్లో స్పష్టం చేశారు. పాలనను దొరతనానికి ప్రతీకగా కాకుండా, ప్రజలందరూ కలిసి చేసే ఒక నిర్మాణాత్మక ప్రక్రియగా నిర్వచించిన తీరు ఆయనలోని శ్రమ సంస్కృతి తాత్వికతను స్పష్టంగా ప్రతిబింబిస్తోంది.'గుంపు' అనేది ప్రజలకు ప్రతీక అయితే, 'మేస్త్రీ' ఆ ప్రజల ఆకాంక్షలకు రూపమిచ్చే సమన్వయకర్తకు ప్రతీక. ప్రజాస్వామ్యం ఒక వ్యక్తి సంకల్పంతో నడిచే వ్యవస్థ కాదు. ముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, కార్మికులు, యువత, పలు రంగాల నిపుణులు, కోట్లాది మంది ప్రజలు కలిసి ఒక సమష్టి శక్తిగా మారినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుంది. ఆ సమష్టి సంకల్పానికి దిశానిర్దేశం చేస్తూ, అందరినీ ఒకే లక్ష్యం వైపు నడిపిస్తూ, రాష్ట్ర నిర్మాణానికి రూపురేఖలు ఇవ్వడమే నిజమైన నాయకత్వం. ఒక్క వ్యక్తి కృషి కంటే అందరినీ కలుపుకొని ముందుకు సాగే నాయకత్వమే గొప్ప ఫలితాలను ఇస్తుంది. 'గుంపు మేస్త్రీ' అనే భావన కూడా ఇదే తత్వాన్ని ప్రతిబింబిస్తుంది.ఒక భవనం నాణ్యతకు మేస్త్రీ ఎంతగా బాధ్యత వహిస్తాడో, ఒక రాష్ట్ర పునర్నిర్మాణం కూడా అంతే బాధ్యతతో ముందుకు సాగాలి. మేస్త్రీ ఎప్పుడూ ఏసీ గదుల్లో కూర్చొని ఆదేశాలు ఇవ్వడు. ఎండనకా, వాననకా పని జరిగే చోటే ఉండి పర్యవేక్షిస్తాడు. అందరినీ కలుపుకొని ముందుకు సాగుతాడు. బలహీనమైన పునాదులను బలోపేతం చేసి, బలమైన నిర్మాణానికి పునాది వేస్తాడు. అదే విధంగా ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యలను అర్థం చేసుకొని, ప్రభుత్వ యంత్రాంగాన్ని సమన్వయం చేస్తూ, సమష్టి కృషితో రాష్ట్రాన్ని ముందుకు నడిపించే బాధ్యత నాయకుడిదే. గత పాలకులు ప్రజలను తమ శాసనాలకు లొంగి ఉండే పాలిత వర్గంగా చూశారు. కానీ రేవంత్‌రెడ్డి నాయకత్వం ప్రజలను రాష్ట్ర నిర్మాణంలో భాగస్వాములుగా మారుస్తోంది. ప్రజల కష్టసుఖాలు తెలిసిన నాయకుడు మాత్రమే తనను తాను 'గుంపు మేస్త్రీ' అని ధైర్యంగా చెప్పుకోగలడు. నాడు ఒక పార్టీ కార్యకర్తగా రాజకీయ జీవితాన్ని ఆరంభించి, జడ్పీటీసీగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా, నేడు ముఖ్యమంత్రి స్థాయికి చేరుకోవడం వ్యక్తిగత విజయగాథ మాత్రమే కాదు. శ్రమను గౌరవించే సంస్కృతి, ప్రజా ఉద్యమాల స్ఫూర్తి, ప్రజాస్వామ్యం అందించే సామాజిక చలనశీలతకు ఇదొక చారిత్రక వ్యక్తీకరణ. శ్రమ, క్రమశిక్షణ, ప్రజల విశ్వాసం కలిస్తే సాధారణ మనిషి కూడా అత్యున్నత స్థాయికి చేరుకోగలడనే సత్యాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్థానం నిరూపిస్తుంది.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో 'తెలంగాణ పునర్నిర్మాణం' అనే గొప్ప యజ్ఞంలో మేమంతా భాగస్వాములమే. ఒక మేస్త్రీ నిర్మాణ పనిలో ప్రతి కార్మికుడి శ్రమను సమన్వయం చేస్తూ లక్ష్యాన్ని చేరుకున్నట్లే, ముఖ్యమంత్రి నాయకత్వంలో మంత్రివర్గం, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజల సహకారంతో ఒకే లక్ష్యం కోసం కృషి చేస్తున్నాం.

సంపదకియం పేజీలో రచనలు పంపవలసిన వాట్సాప్ నంబర్ మెయిల్ ఐడి 9951512539 flashindia999@gmail.com

# ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** బీసీ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, కుట్టు వృత్తి ద్వారా స్వయం ఉపాధి పొందేలా ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు' పథకాన్ని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలన ప్రభుత్వంలో బీసీ మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. బీసీ మహిళలకు 100 శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్లు అందించి, వారిని కేవలం ప్రభుత్వ పథకాల లబ్ధిదారులుగా కాకుండా స్వయం ఉపాధి పొందే మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. 1.19 లక్షల మహిళలకు ప్రయోజనం రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 1,000 చొప్పున మొత్తం 1,19,000 ఆటోమేటిక్ కుట్టు మిషన్లను పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఒక్కో కుట్టు మిషన్ విలువ రూ.12,000 కాగా, లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 100 శాతం సబ్సిడీపై అందజేసా-మని చెప్పారు. ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు అర్హులైన బీసీ మహిళల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మంత్రి వెల్లడించారు. పేద, ఒంటరి మహిళలకు ప్రాధాన్యత కుట్టు వృత్తిపై ఆసక్తి ఉన్న నిరుద్యోగ బీసీ మహిళలకు ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి కల్పించడమే ప్రధాన ఉద్దేశమని మంత్రి తెలిపారు. అత్యంత పేదలు, వితంతువులు, ఒంటరి మహిళలు, నిరాశ్రయులు, అనాథలు, వికలాంగులు, అలాగే కుట్టు వృత్తిలో అనుభవం ఉన్న మహిళలకు నిబంధనల మేరకు ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. కుట్టు మిషన్ల వినియోగంపై అవసరమైన శిక్షణను కూడా తప్పనిసరి చేస్తున్నట్లు తెలిపారు. మొదటి దశలో 1.19 లక్షల మందికి అవకాశం కుట్టు మిషన్లు కోరుకునే మహిళల సంఖ్య ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, మొదటి దశలో 1.19 లక్షల మంది అర్హులకు ప్రయోజనం కల్పిస్తామని మంత్రి చెప్పారు. భవిష్యత్‌లో పథకాన్ని మరింత విస్తరించి ఎక్కువ మంది బీసీ మహిళలకు ప్రయోజనం కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మహిళల ఉపాధికి ప్రభుత్వం అండ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు, ఇతర స్వయం ఉపాధి కార్యక్రమాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. అదే విధంగా 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు' పథకం ద్వారా బీసీ మహిళలకు ఇంటి నుంచే ఆదాయం పొందే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. బీసీ సంక్షేమ శాఖ ద్వారా ఆత్మగౌరవ భవనాలకు నిధులు కేటాయిస్తూ, వాటి నిర్మాణాలను పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ఇటీవల బలహీన వర్గాల ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి బీసీల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని చెప్పారు. కులగణన అనంతరం బీసీల అభివృద్ధికి సంబంధించిన తదుపరి కార్యాచరణను ముందుకు తీసుకెళ్తామని మంత్రి పేర్కొన్నారు. పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణకు భారీగా తరలిరావాలి ఈనెల 14వ తేదీ సాయంత్రం 4 గంటలకు హెచ్ఎండీఏ గ్రౌండ్స్ ఎదురుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఆవిష్కరించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ చాంపియన్‌గా నిలుస్తోందని, మహాత్మా జ్యోతిబాపూలేను స్మరించుకుంటూ ప్రగతి భవన్‌ను "మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్" గా, సచివాలయాన్ని "డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం"'గా పేరు మార్చినట్లు తెలిపారు. అలాగే ఈనెల 18వ తేదీన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని మంత్రి తెలిపారు. ఈ రెండు కార్యక్రమాల్లో బీసీ ప్రజాప్రతినిధులు, బీసీ సంఘాల నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు ఈర్లపల్లి శంకరయ్య, నవీన్ యాదవ్, కాలేరు వెంకటేష్, వివిధ కులాల కార్పొరేషన్ చైర్మన్లు, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాలమయాదేవి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు మల్లయ్య బట్టు, అలోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మన స్వాతంత్ర్యానికి ఘనమైన గుర్తింపు

**అమెరికా :** భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అమెరికాలోని ప్రముఖ రాష్ట్రాలైన డెలావేర్, న్యూయార్క్, న్యూజెర్సీలు ఆగస్టు 15ను 'ఇండియా డే'గా అధికారికంగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశాయి. భారత స్వాతంత్ర్య సంగ్రామ ప్రాముఖ్యతతో పాటు అమెరికా సామాజిక, ఆర్థిక వికాసంలో భారతీయ-అమెరికన్ల భాగస్వామ్యాన్ని, వారి పాత్రను స్మరించుకుంటూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయా రాష్ట్రాల గవర్నర్లు తెలిపారు. డెలావేర్ గవర్నర్ మాథ్యూ మే-యర్ ఈ మేరకు ప్రత్యేక ప్రకటనను విడుదల చేస్తూ.. రాష్ట్రంలో వేగంగా పెరుగుతున్న భారతీయ-అమెరికన్ సమాజం వారి సంస్కృతి, సేవలు, ప్రావీణ్యంతో డెలావేర్ ప్రగతికి ఎంతగానో తోడ్పడుతోందని కొనియాడారు. న్యూజెర్సీ గవర్నర్ మైకీ షెరిల్, న్యూయార్క్ గవర్నర్ క్యాథీ హోచుల్ కూడా తమ రాష్ట్రాల్లో ఆగస్టు 15ను 'ఇండియా ఇండిపెండెన్స్ డే'గా గుర్తిస్తున్నట్లు వెల్లడించారు. విద్య, వైద్యం, సాంకేతికత, వ్యాపారం, ప్రజాసేవ రంగాల్లో భారతీయుల కాలానుగుణ కృషిని, భారత్-అమెరికా దేశాల మధ్య ఉన్న ప్రజాస్వామ్య బంధాన్ని ఈ ప్రకటనలు ప్రతిబింబిస్తున్నాయని న్యూయార్క్‌లోని భారత కాన్సులేట్ జనరల్ హర్షం వ్యక్తం చేశారు. ఈ ఏడాది భారత్ తన 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని వందేమాతరం 150 ఏళ్ల వేడుకలతో పాటు యువశక్తి ప్రధాన ఇతివృత్తంగా జరుపుకోనుంది. అమెరికాలోని భారత రాయబార కార్యాలయాలు, కాన్సులేట్‌ల నేతృత్వంలో జాతీయ జెండా ఆవిష్కరణలు, సాంస్కృతిక ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించనున్నారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా న్యూయార్క్‌లోని ఎంపైర్ స్టేట్ బిల్డింగ్, సీటెల్‌లోని స్పేస్ నీడిల్ వంటి ప్రసిద్ధ నిర్మాణాలను మువ్వన్నెల కాంతులతో అలంకరించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

# నిర్మాణానికి నిధుల కష్టాలు

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** రాష్ట్రంలో కార్పొరేట్ స్థాయి విద్యను పేదలకు ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రారంభించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ (టీపీఎస్) ఏర్పాటు ఆలస్యం అయ్యేలా కనిపిస్తున్నది. టీపీఎస్ లను సాధ్యమైనంత త్వరగా పట్టాలెక్కించాలని ప్రభుత్వం భావిస్తున్నప్పటికీ.. నిధుల కేటాయింపు, పరిపాలనా అనుమతుల సమస్యల వల్ల స్కూళ్ల నిర్మాణ ప్రక్రియ తీవ్ర ఆలస్యమవుతున్నది. క్యూర్ అవతల చేపట్టనున్న 95 స్కూళ్లకు రూ. 928 కోట్ల నిధులు అవసరమవుతాయని ప్రభుత్వం అంచనా వేసింది. అందుకు స్టేట్ ఫండ్ తో పాటు ఏఐఐబీ నుండి అప్పు తీసుకోవాలని భావిస్తున్నది. ఇదిలా ఉండగా.. రాష్ట్రవ్యాప్తంగా టీపీఎస్ లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించగా, ఇప్పటికే ఐదు మంజూరు చేసింది. పైలట్ ప్రాజెక్టులో భాగంగా చేపడుతున్న మంచాల, వంగూరు, పోల్కంపల్లి పబ్లిక్ స్కూళ్ల పనుల్లో వేగం పెంచి, డిసెంబర్ నాటికి పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా అధికారులు చర్యలు వేగవంతం చేశారు. అందుకు సంబంధించి నిర్మాణ పనుల పురోగతి, నిధుల విడుదల, మౌలిక వసతులు, ఫర్నిచర్ తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు.

**సవాల్‌గా మారిన భూసేకరణ**

మొత్తం 100 టీపీఎస్ లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ.. క్షేత్రస్థాయిలో స్థలాల కేటాయింపు అధికారులకు పెద్ద సవాల్‌గా మారింది. స్కూల్ నిర్మాణానికి కనీసం నాలుగు ఎకరాల అనువైన భూమి లభించకపోవడం, కొన్ని ప్రాంతాల్లో వివాదాస్పద స్థలాలు ఉండటంతో భూసేకరణ ప్రక్రియ ఆలస్యమవుతున్నది. పైలట్ ప్రాజెక్ట్ కింద కొన్ని పాఠశాలల పనులు మాత్రమే కొలిక్కిరాగా.. మిగిలిన 94 పాఠశాలల ఏర్పాటుకు సంబంధించిన పరిపాలనా అనుమతులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. నిధుల కేటాయింపులు, ప్రతిపాదనల సవరణల కారణంగా అనుమతుల ప్రక్రియ ఆలస్యమవుతుండటంతో టెండర్ల ప్రక్రియ కూడా ముందుకు సాగడం లేదు. ఇప్పటికేర ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఆరుట్ల, మంచాలలో, కల్వకుర్తి నియోజకవర్గంలోని వంగూరు, పోల్కంపల్లిలో మరో రెండింటిని ఏడాదిన్నర క్రితమే మంజూరు చేశారు. ఆరుట్ల టీపీఎస్ ను ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన విషయం తెలిసిందే. మార్చిలో గజ్వేల్ నియోజకవర్గంలో టీపీఎస్ ఏర్పాటుకు ప్రభుత్వం రూ. 16 కోట్లు మంజూరు చేసింది. గతంలో ఇప్పటికే ఉన్న పాఠశాలలను టీపీఎస్ లుగా మార్చేందుకు విద్యాశాఖకు ప్రతిపాదనలు పంపారు.

**వచ్చే ఏడాదికి డౌటే..**

ఈ ఏడాది బడ్జెట్ లో రూ. 500 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. కానీ క్షేత్రసా-యిలో టీపీఎస్ లకు అనుమతులు వచ్చి టెండర్లు పిలిచి నిర్మాణాలు పూర్తి చేయడానికి చాలా సమయం పట్టేలా ఉంది. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా చూస్తే.. వచ్చే విద్యా సంవత్సరం నాటికి స్కూళ్లు ఏర్పాటు కావడం అసాధ్యంగా కనిపిస్తున్నది. అనుమతులు లభించి, టెండర్లు పూర్తయి, నిర్మాణాలు పూర్తయ్యేసరికి సుదీర్ఘ సమయం పడుతుండటంతో వచ్చే విద్యాసంవత్సరానికి ఈ పాఠశాలలు అందుబాటులోకి రావడం కష్టమేనని తెలుస్తోంది.

# ఇటీవలే మోడీతో భేటీ.. ఇంతలోనే..



**న్యూ ఢిల్లీ :** పంజాబ్ మాజీ డిప్యూటీ సీఎం, శిరోమణి అకాలీదళ్ (ఎస్ఏడీ) అధినేత సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌పై దాడి జరిగింది. గురువారం మహారాష్ట్ర నాందేడ్ గురుద్వారాలో ఈ దాడి జరిగింది. ఈ ఘటనలో సుఖ్ బీర్ సింగ్ తో పాటు సెక్యూరిటీ సిబ్బందికి గాయాలయ్యాయి. దీంతో సుఖ్ బీర్ ను హుటాహుటీన ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే ఈ దాడికి పాల్పడింది ఓ నిహంగ్ సిక్కు అని ప్రాథమికంగా ప్రచారం జరుగుతోంది.

**ఇటీవలే మోడీతో భేటీ.. ఇంతలో దాడి:**

కాగా సుఖ్ బీర్ సింగ్ బాదల్ ఇటీవలే ప్రధాని నరేంద్ర మోడీతో భేటీ అయ్యారు. డీలిమిటేషన్ ప్రక్రియకు బాదల్ మద్దతు సైతం ప్రకటించారు. అయితే త్వరలో జరగనున్న పంజాబ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ-అకాలీదళ్ మధ్య మళ్లీ పొత్తు పొడువబోతోందనే ఊహాగానాలు జోరుగా వినిపిస్తున్నాయి. నిజానికి గతంలో ఎస్ఏడీ ఎన్డీయే కూటమితోనే ఉంది. కానీ సాగు చట్టాల వివాదంతో ఎన్డీయే కూటమి నుంచి శిరోమణి అకాలీదళ్ బయటకు వచ్చింది. ఈ క్రమంలో ఇటీవలే పీఎంతో సుఖ్ బీర్ సింగ్ భేటీ కావడం ఇంతలోనే ఈ దాడి జరగడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.

## రంగనాథ్‌కు హైకోర్టు ధిక్కరణ నోటీసులు..

**కోర్టు ఆదేశాలు ఉల్లంఘించారన్న ఆరోపణలపై చర్యలు**
**వాణి కో-ఆపరేటివ్ సొసైటీ కూల్చివేతపై సుమోటో విచారణ**
**రెవెన్యూ అధికారుల నివేదిక లేకుండానే కూల్చివేతలు?**

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలతో వార్తల్లో నిలిచిన హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టు షాక్ ఇచ్చింది. న్యాయస్థానం ఇచ్చిన ముందస్తు ఆదేశాలను ఉల్లంఘించి కూల్చివేతలు చేపట్టారన్న వ్యవహారంలో ఆయనపై కోర్టు ధిక్కరణ చర్యలకు శ్రీకారం చుట్టింది. 'వాణి కో-ఆపరేటివ్ హెచ్‌జీఎస్ సొసైటీ'కి సంబంధించిన భవనాల కూల్చివేత అంశంపై హైకోర్టు తీవ్రంగా స్పందిస్తూ, ఈ వివాదాన్ని సుమోటోగా స్వీకరించింది. కోర్టు ఆదేశాలు అమల్లో ఉన్నప్పటికీ లెక్కచేయకుండా యంత్రాలతో కూల్చివేతలు చేపట్టడంపై ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ కమిషనర్ రంగనాథ్‌కు నోటీసులు జారీ చేసింది.

**రెవెన్యూ అధికారుల సూచనలు లేవు..**

ఈ కేసు విచారణ సందర్భంగా రెవెన్యూ శాఖ నుంచి ఎలాంటి అధికారిక సూచనలు లేదా నివేదికలు లేనప్పటికీ హైడ్రా అధికారులు ఏకపక్షంగా కూల్చివేతలు చేపట్టారని బాధితుల తరఫున న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కమిషనర్ రంగనాథ్ తీసుకున్న చర్యల వల్ల ఇతర ప్రభుత్వ అధికారులు కూడా ఇప్పుడు కోర్టు బోనులో నిలవాల్సి వస్తోందని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. ఈ అంశంపై పూర్తి స్థాయి నిజానిజాలను తేల్చేందుకు సదరు స్థలానికి సంబంధించిన సమగ్ర నివేదికను అందజేయాలని సంబంధిత జిల్లా కలెక్టర్‌ను హైకోర్టు ఆదేశించింది. అనంతరం ఈ కేసు యొక్క తదుపరి విచారణను వచ్చే నెల 9వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ఉన్నత న్యాయస్థానం ప్రకటించింది.


# మహిళపైకి దూసుకెళ్లిన ప్రొడ్యూసర్ కారు..



**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :**

హైదరాబాద్‌లోని అబిడ్స్ పరిధిలో ఫిల్మ్ ప్రొడ్యూసర్ బొమ్మకు మురళి కారు బీభత్సం సృష్టించింది. రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళపై కారు దూసుకెళ్లడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితురాలు నాంపల్లి ఆండాళమ్మ బస్తీకి చెందిన సునీతగా అధికారులు గుర్తించారు. ఆమె గన్‌ఫౌండ్రీలోని ఎస్‌బీఐ బ్యాంకులో హౌస్‌కీపింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. విధులు ముగించుకుని నిన్న సాయంత్రం(ఆగస్టు 12) చాపెల్ రోడ్డు గుండా ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా, ప్రొడ్యూసర్ బొమ్మకు మురళి వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్న మహానంద కారును వేగంగా తీసుకొచ్చి సునీతపైకి ఎక్కించాడు. ఈ ప్రమాదంలో ఆమె కాలు ఫ్రాక్చర్ అవ్వడంతో పాటు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అనంతరం బాధితురాలి కుటుంబ సభ్యులు ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం సహాయం చేయాలని కారు య-జమాని, సినీ నిర్మాత బొమ్మకు మురళికి ఫోన్ ద్వారా విజ్ఞప్తి చేశారు. అయితే ఆయన తీవ్ర నిర్లక్ష్యంగా, దురుసుగా సమాధానమిస్తూ "కారు నాదే, కానీ నేను పైసా కూడా ఇవ్వను.. కావాలంటే ప్రమాదం చేసిన డ్రైవర్‌నే చంపుకోండి" అని బాధ్యతారాహిత్యంగా మాట్లాడారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై బాధితురాలి కుటుంబం ఇచ్చిన ఫిర్యాదు మేరకు అబిడ్స్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌కు చెందిన బొమ్మకు మురళి, ఒక టెక్నోక్రాట్, సామాజిక, రాజకీయ కార్యకర్త నుంచి ఆ తర్వాత సినిమా నిర్మాతగా మారారు. "శరణం గచ్ఛామి" ఆయన మొదటి సినిమా. తెలుగు, తమిళ, హిందీ భాషలలో విడుదలైన ఈ చిత్రం భారత రాజ్యాంగం, రిజర్వేషన్ల వ్యవస్థ అనే అంశాన్ని చర్చిస్తుంది.

# మరి సామాన్యుల సంగతేంటి?




**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నటుడు ప్రకాశ్ రాజ్ ఓటు తొలగింపు అంశంపై వివాదం రాజుకుంది. ప్రకాశ్ రాజ్ ఓటు విషయంలో నిబంధనల ప్రకారమే షిఫ్టెడ్ కేటగిరికి మార్చామని, తన ప్రస్తుత నివాస చిరునామా ఆధారంగా ఫారమ్-6 సమర్పించి ఓటు హక్కును తిరిగి పొందే వెసులుబాటు ఆయనకు ఉందని ఈసీ అధికారులు ఇచ్చిన స్పష్టతపై ప్రకాశ్ రాజ్ మరోసారి స్పందించారు. ఈ మేరకు గురువారం ఎక్స్ వేదికగా మరో వీడియో రిలీజ్ చేశారు. తన ఓటును తీసేశారని వీడియో చేశాను కాబట్టి నా ఓటును మళ్లీ ఇచ్చారని అదే సామాన్య ప్రజల సంగతి ఏంటని నిలదీశారు.

**ఇదేం రాజకీయం?..**

నేను నిన్న విడియో పెట్టగానే దాన్ని గంటల వ్యవధిలోనే మిలియన్స్ మంది చూశారని దాంతో అధికారులు నాకు ఫోన్ చేసి పొ-రపాటు జరిగిందని దానిని సరిదిద్దామని చెప్పారన్నారు. ఆ సాయంత్రానికే తన ఓటు నమోదు చేసుకున్న అడ్రస్‌లో ఉండటం లేదని అబద్ధం నేనే అంగీకరించినట్లు అబద్ధం చెబుతున్నారని మండిపడ్డారు. ఇందుకు సంబంధించి అధికారులు తనతో మాట్లాడిన అన్ని కాల్ రికార్డులు తన వద్ద ఉన్నాయన్నారు. సాయంత్రానికి బీఎల్ఓ కెమెరాతో వెళ్లి చుట్టుపక్కల వారితో మాట్లాడించి గోదీ మీడియా హల్ చల్ చేసిందని విమర్శించారు. ఇదంతా ఏం నాటకం, ఇదేం రాజకీయం అని ప్రశ్నించారు.


# నిర్మాణానికి నిధుల కష్టాలు




**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** రాష్ట్రంలో కార్పొరేట్ స్థాయి విద్యను పేదలకు ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రారంభించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ (టీపీఎస్) ఏర్పాటు ఆలస్యం అయ్యేలా కనిపిస్తున్నది. టీపీఎస్ లను సాధ్యమైనంత త్వరగా పట్టాలెక్కించాలని ప్రభుత్వం భావిస్తున్నప్పటికీ.. నిధుల కేటాయింపు, పరిపాలనా అనుమతుల సమస్యల వల్ల స్కూళ్ల నిర్మాణ ప్రక్రియ తీవ్ర ఆలస్యమవుతున్నది. క్యూర్ అవతల చేపట్టనున్న 95 స్కూళ్లకు రూ. 928 కోట్ల నిధులు అవసరమవుతాయని ప్రభుత్వం అంచనా వేసింది. అందుకు స్టేట్ ఫండ్ తో పాటు ఏఐఐబీ నుండి అప్పు తీసుకోవాలని భావిస్తున్నది. ఇదిలా ఉండగా.. రాష్ట్రవ్యాప్తంగా టీపీఎస్ లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించగా, ఇప్పటికే ఐదు మంజూరు చేసింది. పైలట్ ప్రాజెక్టులో భాగంగా చేపడుతున్న మంచాల, వంగూరు, పోల్కంపల్లి పబ్లిక్ స్కూళ్ల పనుల్లో వేగం పెంచి, డిసెంబర్ నాటికి పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా అధికారులు చర్యలు వేగవంతం చేశారు. అందుకు సంబంధించి నిర్మాణ పనుల పురోగతి, నిధుల విడుదల, మౌలిక వసతులు, ఫర్నిచర్ తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు.

**సవాల్‌గా మారిన భూసేకరణ**

మొత్తం 100 టీపీఎస్ లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ.. క్షేత్రస్థాయిలో స్థలాల కేటాయింపు అధికారులకు పెద్ద సవాల్‌గా మారింది. స్కూల్ నిర్మాణానికి కనీసం నాలుగు ఎకరాల అనువైన భూమి లభించకపోవడం, కొన్ని ప్రాంతాల్లో వివాదాస్పద స్థలాలు ఉండటంతో భూసేకరణ ప్రక్రియ ఆలస్యమవుతున్నది. పైలట్ ప్రాజెక్ట్ కింద కొన్ని పాఠశాలల పనులు మాత్రమే కొలిక్కిరాగా.. మిగిలిన 94 పాఠశాలల ఏర్పాటుకు సంబంధించిన పరిపాలనా అనుమతులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. నిధుల కేటాయింపులు, ప్రతిపాదనల సవరణల కారణంగా అనుమతుల ప్రక్రియ ఆలస్యమవుతుండటంతో టెండర్ల ప్రక్రియ కూడా ముందుకు సాగడం లేదు. ఇప్పటికేర ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఆరుట్ల, మంచాలలో, కల్వకుర్తి నియోజకవర్గంలోని వంగూరు, పోల్కంపల్లిలో మరో రెండింటిని ఏడాదిన్నర క్రితమే మంజూరు చేశారు. ఆరుట్ల టీపీఎస్ ను ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన విషయం తెలిసిందే. మార్చిలో గజ్వేల్ నియోజకవర్గంలో టీపీఎస్ ఏర్పాటుకు ప్రభుత్వం రూ. 16 కోట్లు మంజూరు చేసింది. గతంలో ఇప్పటికే ఉన్న పాఠశాలలను టీపీఎస్ లుగా మార్చేందుకు విద్యాశాఖకు ప్రతిపాదనలు పంపారు.

**వచ్చే ఏడాదికి డౌటే..**

ఈ ఏడాది బడ్జెట్ లో రూ. 500 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. కానీ క్షేత్రస్థా-యిలో టీపీఎస్ లకు అనుమతులు వచ్చి టెండర్లు పిలిచి నిర్మాణాలు పూర్తి చేయడానికి చాలా సమయం పట్టేలా ఉంది. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా చూస్తే.. వచ్చే విద్యా సంవత్సరం నాటికి స్కూళ్లు ఏర్పాటు కావడం అసాధ్యంగా కనిపిస్తున్నది. అనుమతులు లభించి, టెండర్లు పూర్తయి, నిర్మాణాలు పూర్తయ్యేసరికి సుదీర్ఘ సమయం పడుతుండటంతో వచ్చే విద్యాసంవత్సరానికి ఈ పాఠశాలలు అందుబాటులోకి రావడం కష్టమేనని తెలుస్తోంది.

# ఘనంగా శ్రీ విశ్వకర్మ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం...





**మేడిపల్లి,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** శ్రీ విశ్వకర్మ సంఘం మేడి పల్లి నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణం లో ఘనంగా జరిగింది. సంఘ అధ్యక్షులు కందోజు వెంక టాచారి, ప్రధాన కార్య దర్శి కూరెళ్ల లక్ష్మీనారాయ ణచారి సంయుక్త ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంగ తుర్తి రవిచారి ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ కార్యక్ర మంలో నూతన కార్యవర్గం గా అధ్యక్షులుగా బెజ్జంకి శ్రీనివాసచారి, ప్రధాన కార్య దర్శిగా శ్రీరామోజు వేణుచా రి, కోశాధికారిగా మెులు పోజు రాజుచారితో పాటు ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి హాజరై మాట్లాడుతూ.. సమాజంలో విశ్వకర్మల సేవలు ఎంతో గొప్పవని, అందరూ ఐక్యత తో ఉంటూ సంఘ అభివృద్ధి కి పాటుపడాలని పిలుపు నిచ్చారు.గడిచిన 21 సంవ త్సరాలుగా ఎలాంటి విభేదా లు లేకుండా సంఘాన్ని ఏక తాటిపై నడిపిస్తూ,అభివృద్ధి కి అహర్నిశలు కృషి చేసిన మాజీ అధ్యక్షులు కందోజు వెంకటాచారి, ప్రధాన కార్య దర్శి కూరెళ్ల లక్ష్మీనారాయ ణచారిల సేవలను ఆయన ప్రత్యేకంగాఅభినందించారు. నూతనంగా ఎన్నికైన కమి టీ కూడా అదే స్ఫూర్తితో సంఘాన్ని మరింత ముందు కు తీసుకెళ్లాలని ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలో సిరిపురం సర్వేశ్వర్‌చారి, జంగాచారి, రమేష్‌చారి, పబ్బోజు శ్రీనివాస్‌చారి, సోమాచారి, సుత్తోజు కుమారస్వామి, బాలాచారి, శంకరాచారి, రాములుచారి, బాలరాజు చారి, శ్రీనివాస చారి, రామాచారితో పాటు భారీ సంఖ్యలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ చేయూత పింఛన్ కు దరఖాస్తు చేసు కోండి



**మేడిపల్లి,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'చేయూత' పింఛన్ పథకం కింద అర్హులైన కొత్త లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను చేసుకోవాలని బిల్డ ర్ సెల్ కన్వీనర్ పాలకుర్తి శేషగిరిరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త పింఛన్ల కోసం ఎదురు చూస్తున్న అర్హులైన పేదలు ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలని కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆగస్టు 31వ తేదీ లోపు చేయూత పింఛన్ కోసం కొత్తగా దరఖాస్తు చేసుకో వాలని స్పష్టం చేశారు.ఈ పథకానికి సంబంధించిన దరఖాస్తు విధానం, అర్హత లు,అవసరమైన పత్రాలు మరియు ఇతర పూర్తి వివ రాల కోసం స్థానిక బోడుప్ప ల్ సర్కిల్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించా లని ఆయన సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ నిర్ణీత గడువు లోగా దర ఖాస్తు చేసుకోని ప్రభుత్వ సంక్షేమ పథకాన్ని సద్విని యోగం చేసుకోవాలని పాల కుర్తి శేషగిరిరావు ఈ సంద ర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం



**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** ప్రత్యేక అవసరాలు గల పిల్లల (సిడబ్ల్యూఎస్ఎన్)సమగ్ర అభివృద్ధి,విద్యా అవకాశాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో మిర్యాలగూడ డివిజన్ స్థాయిలో ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమం మిర్యాలగూడ పట్టణంలోని సెయింట్ మేరీస్ హై స్కూల్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సెక్టోరియల్ ఆఫీసర్ కత్తుల రవీందర్ ప్రత్యేక అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సేవలు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల సామర్థ్యాలను గుర్తించి,వారి అభివృద్ధికి పాఠశాలలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు.జిల్లా రిసోర్స్ పర్సన్లు బ్రహ్మాచారి మరియు రవి ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు,వారికి అందుబాటులో ఉన్న విద్యా సౌకర్యాలు,వ్యక్తిగత విద్యా ప్రణాళిక (ఐఇపి),ప్రభుత్వ సంక్షేమ పథకాలు,తల్లిదండ్రుల పాత్ర వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు తమ సందేహాలను నివృత్తి చేసుకుని, పిల్లల అభివృద్ధికి అవసరమైన సూచనలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు,ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి సిఆర్పిఎస్,ఎం ఐ ఎస్,సిసిఓ, లు ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులు మరియు ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# నూతన ఎస్సైని సన్మానించిన వెలువర్తి యూత్ అసోసియేషన్ సభ్యులు

**వలిగొండ, ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా గురువారం విధుల్లో జాయిన్ అయిన శ్రీకాంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించిన వెలువర్తి యూత్ అసోసియేషన్ సభ్యులు. ఈ సందర్భంగా వెలువర్తి గ్రామంలో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు15న నిర్వహిస్తున్న రక్తదాన శిబిరానికి రావాల్సిందిగా నూతన ఎస్సైని కోరారు. ఈ కార్యక్రమంలో వెలువర్తి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కూచిమల్ల సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద రాజు, మల్లం నరేష్, ప్రధాన కార్యదర్శి కూచిమల్ల నాగేష్, బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, కలుకూరి విక్రమ్, కలుకూరి మహేష్, కూచిమల్ల నాగేంద్రప్రసాద్, ఎడవల్లి గణేష్, చేగూరి మత్స్యగిరి, ఎర్రం సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హామీల కమిటీ చైర్మన్ గా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ బాధ్యతల స్వీకరణ




**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :**

ప్రభుత్వ హామీల కమిటీ (ఎస్యూరెన్స్ కమిటీ)చైర్మన్‌గా ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.తెలంగాణ శాసన మండలిలో జరిగిన ప్రభుత్వ హామీల కమిటీ(అస్సురెన్స్ కమిటీ)2026--27 ప్రాథమిక సమావేశంలో చైర్మన్‌గా పాల్గొని కమిటీ కార్యకలాపాలపై చర్చించారు.ఈ సందర్భంగా గౌరవ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్,కమిటీ సభ్యులు భాను ప్రసాద్,రవీందర్, మధుసూదన్,లెజిస్లేటివ్ సెక్రటేరియట్ అధికారులు నరసింహాచారి,తిరుపతి లు ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ కి శుభాకాంక్షలు,అభినందనలు తెలిపారు.ప్రభుత్వం శాసనసభలో ఇచ్చిన హామీల అమలును సమర్థవంతంగా పర్యవేక్షిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలు సకాలంలో నెరవేరేలా కృషి చేస్తానని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తెలిపారు.

# శ్రావణ మాస బోనాల మహోత్సవం లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం తకెళ్లపాడు గ్రామంలో గురువారం నిర్వహించిన శ్రావణ మాస బోనాల మహోత్సవంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.శ్రావణ మాస బోనాల మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించిన గ్రామ ప్రజలకు,నిర్వాహకులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.గ్రామంలో ఆధ్యాత్మికత, ఐక్యత,సాంస్కృతిక సంప్రదాయాలను కొనసాగిస్తూ ఇలాంటి పండుగలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తులు అరెస్ట్..

**చైతన్యపురి,ఫ్లాష్ ఇండియా :** ఒరిస్సా నుండి బైకుల ద్వారా గంజాయి తీసుకొచ్చి ఎల్బీనగర్ ప్రాంతంలో విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసిన ఘటన గురువారం జరిగింది. ఎలిశాల నవీన్(22), జాక శివకుమార్ (26), వైద్య జగదీష్ (26) అను ముగ్గురు వ్యక్తులు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. ఇదే సమయంలో రియల్ ఎస్టేట్ కార్యాలయంలో పని చేసే ఒరిస్సాకు చెందిన కార్మికుడితో కలిసి గంజాయికి అలవాటు పడ్డారు. అనంతరం ఒరిస్సా కార్మికుడి సహాయంతో గంజాయి కొనుగోలుకు మార్గం సుగమం చేసుకున్నారు. ఈ క్రమంలో ఒరిస్సా ప్రాంతంలో గంజాయి అమ్మకాల చోటకు బైక్‌లపై వెళ్ళి 10 నుంచి 20 కేజీల గంజాయిని తీసుకొని వచ్చి అమ్మకాలు చేపడుతూ ముగ్గురు సొమ్ము చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఎన్టీఆర్ నగర్, కొత్తపేట సరూర్ నగర్ ప్రాంతంలో గంజాయి అమ్మకాలకు పాల్పడుతున్న క్రమంలో ఎస్టీఎఫ్ డీ టీం సీఐ నాగరాజు తన సిబ్బందితో కలిసి పై ముగ్గురిని పట్టుకున్నారు. 11.7 కేజీల గంజాయితో పట్టుబడ్డారు. దీని విలువ రూ.6 లక్షలు ఉంటుంది. వీరిపై కేసు నమోదు చేసి వారి వద్ద ఉన్న టూవీలర్‌ను, సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను, గంజాయిని సరూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు సీఐ నాగరాజు తెలిపారు.

**97 గ్రాముల హాష్ ఆయిల్, గంజాయి పట్టివేత..**

మేడ్చల్ మల్కాజిగిరి ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్, తన సిబ్బందితో కలిసి ఎల్‌బీనగర్ ప్రాంతంలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు గురువారం నిర్వహించిన దాడుల్లో ఇద్దరు వ్యక్తుల వద్ద 97 గ్రాముల హాష్ ఆయిల్, 110 గ్రాముల గంజాయి పట్టుబడింది. ఈ కేసులో తోట సాగర్(34), శ్రీకాంత్ సాగర్ (32) ఇద్దరిని అరెస్టు చేశారు. వారి వద్ద ఉన్న కారును, సెల్ ఫోన్లు సీజ్ చేశారు. నిందితులను, గంజాయి, హష్ ఆయిల్ ను సరూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు సరూర్‌నగర్ అసిస్టెంట్ కమిషనర్ ప్రదీప్‌రావు తెలిపారు.

# ప్రభుత్వ ఐటీఐ(I.T.I), శామీర్పేట్ / ఆధునిక సాంకేతికత కేంద్రం (ATC)లో 2వ దశ ప్రవేశాలు



**హైదరాబాద్, ఫ్లాష్ ఇండియా :** 2026-27 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ ఐటీఐ, శామీర్పేట్ మరియు ఆధునిక సాంకేతికత కేంద్రం (ATC)లో వివిధ ట్రేడ్లలో 2వ దశ ప్రవేశాల కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి..

ఆన్లైన్ దరఖాస్తులు మరియు వెబ్ ఆప్షన్లు: 06-08-2026 నుండి 15-08-2026 వరకు.

**అర్హత:**

10వ తరగతి లేదా 8వ తరగతి ఉత్తీర్ణులు (ట్రేడ్కు అనుగుణంగా) దరఖాస్తు చేసుకోవచ్చు. 01-08-2026 నాటికి 14 సంవత్సరాలు నిండిన అభ్యర్థులు ప్రవేశానికి అర్హులు. గరిష్ట వయోపరిమితి లేదు.

**దరఖాస్తువిధానం:**

అభ్యర్థులు https://iti.telangana.gov.in వెబ్సైట్లో నమోదు చేసుకుని ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసి, తమ అభిరుచికి అనుగుణంగా ITIలు మరియు ట్రేడ్లకు వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి. మొదటి దశలో దరఖాస్తు చేసిన అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. అయితే, అవసరమైతే ఒరిజినల్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తి చేసుకుని, తమ లాగిన్ ద్వారా వెబ్ ఆప్షన్లు సమర్పించాలి.

అభ్యర్థులు ఆధార్, SSC మెమో, స్టడీ, కులం, స్థానికత తదితర అసలు ధృవపత్రాలను స్పష్టంగా స్కాన్ చేసి వెబ్సైట్లో అప్లోడ్ చేయాలి. సీట్ల కేటాయింపు మెరిట్, రిజర్వేషన్ నిబంధనలు మరియు వెబ్ ఆప్షన్ల ఆధారంగా జరుగుతుంది. ఎక్కువ సంఖ్యలో వెబ్ ఆప్షన్లు ఇవ్వడం ద్వారా సీటు పొందే అవకాశాలు మెరుగుపడతాయి.ప్రభుత్వ ఐటీఐ, శామీర్పేట్లో అందుబాటులో ఉన్న ట్రేడ్లు 1.ఫిట్టర్, 2.ఎలక్ట్రీషియన్, 3.సీఎన్సీ మెషీన్ టెక్నీషియన్, 4.మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్,5.ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, 6.వర్చువల్ అనాలిసిస్ అండ్ డిజైనర్, 7.ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ ,8..మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ టెక్నీషియన్

**మరిన్ని వివరాలకు సంప్రదించండి:**

**9866843920,,9866513784, 9553515596**

**బి. హరికృష్ణ**<br>
**ప్రిన్సిపాల్**<br>
**ప్రభుత్వ ఐటీఐ(ITI) &**<br>
**ఆధునిక సాంకేతికత కేంద్రం**<br>
**(ATC),శామీర్పేట్**

# ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు రిజర్వేషన్ పక్కాగా అమలు చేయాలి



**జనగామ, ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులకు సూచించారు. గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు సంబంధించిన రిజర్వేషన్ అమలు, బ్యాక్లాగ్ ఖాళీల భర్తీ, పదోన్నతులు, సేవా అంశాలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు, ఇతర సమస్యలపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి ముఖ్య అతిథిగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లాలో వివిధ శాఖల ద్వారా ఎస్సీ, ఎస్టీ, వర్గాల వారికి అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరు తెన్నులను, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు, వాటి పురోగతిపై ఛైర్మన్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి, పథకాల తీరును సంబంధిత శాఖల అధికారులు తమ శాఖల పరిధిలోని సంక్షేమ పథకాలు, రిజర్వేషన్ల అమలు, అట్రాసిటీ కేసుల పురోగతి, విద్య, ఉపాధి, గురుకులాలు, గిరిజన సంక్షేమ కార్యక్రమాలపై ఛైర్మన్ కు వివరించారు.ఈ నేపథ్యంలో ఛైర్మన్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రాజ్యాంగబద్ధంగా కల్పించిన రిజర్వేషన్ విధానాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, ఉద్యోగుల హక్కులను పరిరక్షించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటి కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వారి భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే సబ్ ప్లాన్ నిధులలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖలలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఖర్చు చేయాలని సూచించారు. అదే విధంగా జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఛైర్మన్ సంతృప్తి వ్యక్తం చేశారు.ఎస్టీ వర్గాల వారి సమస్యలు ఏమైనా ఉంటే అధికారులు మానవీయ కోణంలో పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని, బాధితులను గౌరవంగా కూర్చోబెట్టి వారి సమస్యలను ఓపికగా వింటేనే వారికి న్యాయం జరిగిందనే నమ్మకం కలుగుతుందని, వారి ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రతి అధికారి సున్నితంగా వ్యవహరించాలని సూచించారు. వారి అభివృద్ధికి, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసి అభ్యున్నతికి తోడ్పాటును అందించాలని అధికారులకు సూచించారు.సివిల్ రైట్స్ డే నిర్వహించాలని, ఈ సమావేశాలకు స్థానిక ఎస్సై, తహసీల్దార్లతో పాటు శాఖాపరమైన అధికారులు తప్పక హాజరుకావాలన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, బాధితులకు అండగా ఉంటామని స్పష్టం చేశారు.ఈ సమీక్ష సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యులు కె. లక్ష్మీ నారాయణ, రాంబాబు నాయక్, సంతోష్ నాయక్, శంకర్, గృహ నిర్మాణ శాఖ పీడీ మాతృ నాయక్, సీపిఓ చినకోట్యా నాయక్, డిఎంహెచ్ఓ వాణి శ్రీ, ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి విక్రమ్, ఏసీపీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పలు వర్గాల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# పీవీ సింధుపై నెట్టింట్లో ట్రోల్...

న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియం వేదికగా ఆగస్టు 17 నుంచి ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభం కానున్నాయి. గతంలో జరిగిన ఇండియా ఓపెన్ సమయంలో ఎదురైన చేదు అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ముఖ్యంగా స్టేడియం ప్రాంగణంలో కోతుల బెడదను అరికట్టేందుకు కొండముచ్చుల శబ్దాలను హుబెహుబ్‌గా అనుకరించగల ముగ్గురు నిపుణులను నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ వినూత్న పరిష్కారంపై సోషల్ మీడియాలో కొందరు నెటిజన్లు వ్యంగ్యాస్త్రాలు విసిరారు.దీనిపై భారత స్టార్ షట్లర్, ఒలింపిక్ విజేత పి.వి. సింధు స్పందిస్తూ నిర్వాహకుల ప్రయత్నాలను మద్దతుగా నిలిచారు. “ఈ పరిష్కారం చూసి కొందరు నవ్వుకోవచ్చు.. కానీ టోర్నమెంట్ నిర్వహణ కోసం బిఏఐ పడుతున్న శ్రమను అభినందించాలి” అని ‘ఎక్స్’ వేదికగా పోస్ట్ చేశారు. అయితే దీనికి కొందరు నెటిజన్లు సింధు వ్యాఖ్యలపై కూడా ప్రతికూలంగా స్పందిస్తూ, “కోతుల సంగతి పక్కన పెట్టి, ముందు టోర్నమెంట్‌లో సరిగ్గా ఆడటంపై దృష్టి పెట్టండి” అంటూ ఘాటుగా కామెంట్లు చేశారు.నెటిజన్ల విమర్శలపై సింధు వెంటనే స్పందిస్తూ గట్టి కౌంటర్ ఇచ్చారు. టోర్నమెంట్‌లో తన అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చేందుకు వంద శాతం శ్రమిస్తానని, అయితే దీనిపై ఇంత ఆగ్రహం వ్యక్తం చేయడం వెనుక అంతర్యం ఏంటో అర్థం కావడం లేదని అన్నారు. ప్రపంచంలో ఎక్కడ క్రీడా ఈవెంట్లు నిర్వహించినా స్థానికంగా కొన్ని ప్రత్యేక సవాళ్లు ఉంటాయని, ఆటగాళ్లకు ఎలాంటి ఆటంకాలు కలగకూడదనే ఉద్దేశంతో చేసిన ఈ ఏర్పాట్లను ఎందుకు అనవసరంగా వివాదం చేస్తున్నారో అర్థం కావడం లేదని సింధు పేర్కొన్నారు.

# ఇప్పటికైనా కుల్దీప్ ను తీసుకోండి..



భారత జట్టులో స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ కు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని మురళీ కార్తీక్ కీలక సూచనలు చేశారు. అప్పుడే భారత్ అద్భుతమైన విజయాలను సాధిస్తుందని బీసీసీఐ, సెలక్షన్ కమిటీ సభ్యులను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. రవీంద్ర జడేజాతో పాటు కుల్దీప్ యాదవ్ జట్టులో ఉంటే గతంలో మెరుగైన ఫలితాలు వచ్చాయని గుర్తు చేశారు. రోహిత్ శర్మ, రాహుల్ ద్రావిడ్ టైంలో కుల్దీప్ యాదవ్ ను బాగా వాడుకున్నారని వివరించారు. దాంతో చాలా మ్యాచ్ లలో భారత్ గెలిచిన విషయాన్ని స్పష్టం చేశారు. కానీ రోహిత్ ను తప్పించిన తర్వాత కుల్దీప్ యాదవ్ కు ఎక్కువగా అవకాశాలు రావడం లేదన్నారు.అతడు మ్యాచ్ విన్నర్ అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. ఇప్పటికైనా కుల్దీప్ యాదవ్ కు ఎక్కువగా అవకాశాలు ఇచ్చి, భారత జట్టును కాపాడాలన్నారు. శ్రీలంకతో జరిగే టెస్ట్ సిరీస్ నేపథ్యంలో కుల్దీప్ యాదవ్ కూడా ఆడుతున్నాడని వివరించారు. ఈ క్రమంలో రవీంద్ర జడేజ తో పాటు అతడిని వాడుకోవాలని వెల్లడించారు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ త్వరలో రాబోతున్న నేపథ్యంలో భారత్ గెలవాల్సిన పరిస్థితి ఉందని గుర్తు చేశారు. ఈ క్రమంలో కుల్దీప్ యాదవ్ జట్టుకు బాగా ఉపయోగపడతాడని వివరించారు. దీనిపై భారత జట్టు యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు.

## అలాంటి వాళ్లను తీసుకోవద్దు... బీసీసీఐకి కపిల్ దేవ్ హెచ్చరిక..!




భారత జట్టుకు ఆడే క్రికెటర్లను సెలెక్ట్ చేసేటప్పుడు చాలా జాగ్రత్తలు తీసుకోవాలని బీసీసీఐకి కీలక సూచనలు చేశారు కపిల్ దేవ్. ఈ మధ్యకాలంలో భారత సీనియర్లతో పాటు జూనియర్ క్రికెటర్లు స్పిన్ బౌలింగ్ ఎదుర్కోవడంలో విఫలమవుతున్నారని మండిపడ్డారు. స్వదేశంలో కూడా న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టుల్లో భారత్ ఓడిపోవడం దారుణం అన్నారు.ప్రత్యర్థి బౌలర్లు స్పిన్ అద్భుతంగా వేస్తుంటే.. భారత క్రికెటర్లు నిర్లక్ష్యంగా వికెట్లు కోల్పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీని అంతటికి కారణం, దేశవాళి క్రికెట్ ఆడక పోవడమని గుర్తు చేశారు. ఐపీఎల్ ఆడిన క్రికెటర్లను కూడా భారత జట్టులోకి తీసుకోవడం వల్ల భారత జట్టుకు నష్టం జరుగుతుందన్నారు. దేశవాళి క్రికెట్ లో అద్భుతంగా రాణించిన వాళ్లను మాత్రమే భారత జట్టులోకి తీసుకోవాలని రిక్వెస్ట్ చేశారు.సీనియర్ క్రికెటర్లు కూడా దేశవాళి క్రికెట్ ఆడేలా బీసీసీఐ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అప్పుడే భారత జట్టు నుంచి మెరుగైన ప్రదర్శన వస్తుందన్నారు. అటు టీ20 మ్యాచ్ లు పెరిగిన నేపథ్యంలో బుమ్రా లాంటి ఫాస్ట్ బౌలర్లు గాయాల బారిన పడుతున్నారని వివరించారు. ఈ విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టి బీసీసీఐ ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని కూడా కీలక వ్యాఖ్యలు చేశారు.

# ఆ రెండు కారణాల వల్లే!



టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ భవిష్యత్తుపై గత కొంతకాలంగా చర్చ జరుగుతోంది. ఇంగ్లండ్, ఐర్లాండ్ పర్యటనల్లో భారత జట్టు నిరాశాజనక ప్రదర్శన చేయడంతో గంభీర్ కోచింగ్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. అంతకుముందు స్వదేశంలో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా చేతుల్లో ఎదురైన టెస్టు సిరీస్ పరాజయాల తర్వాత కూడా గంభీర్‌ను పదవి నుంచి తొలగించాలనే డిమాండ్లు సోషల్ మీడియాలో వినిపించాయి. అయినప్పటికీ ప్రస్తుతానికి గంభీర్‌కు బీసీసీఐ నుంచి ఎలాంటి ముప్పు లేదని తెలుస్తోంది.

**మార్పు దశలో భారత్:**

తాజా సమాచారం ప్రకారం.. గౌతమ్ గంభీర్‌ను హెడ్ కోచ్ పదవి నుంచి బీసీసీఐ తొలగించకపోవడానికి రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి. టెస్టు క్రికెట్‌లో భారత్ ప్రస్తుతం మార్పు దశలో ఉండటం, అలాగే కీలక ఆటగాళ్ల గాయాలు జట్టు ప్రదర్శనపై ప్రభావం చూపడంను బోర్డు పరిగణనలోకి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇటీవలి కాలంలో భారత టెస్టు జట్టులో మార్పులు చోటుచేసుకున్నాయి. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్ వంటి సీనియర్ ఆటగాళ్లు టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికారు. దీంతో కొత్త కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నేతృత్వంలో యువ ఆటగాళ్లతో కొత్త టెస్ట్ జట్టును నిర్మించే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ పరిస్థితిని బీసీసీఐ కూడా అర్థం చేసుకుంటున్నట్లు సమాచారం. సీనియర్ల స్థానంలో కొత్త ఆటగాళ్లు రావడంతో జట్టుకు స్థిరత్వం రావడానికి కొంత సమయం పడుతుందని బోర్డు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందువల్ల టెస్టు ఫలితాలు ఆశించిన స్థాయిలో లేకపోయినప్పటికీ.. గంభీర్‌పై వెంటనే చర్యలు తీసుకోకూడదనే అభిప్రాయం బీసీసీఐలో ఉన్నట్లు సమాచారం.

**కీలక ఆటగాళ్ల గాయాలు:**

టీమిండియా ఇటీవలి సమస్యల్లో గాయాలు కూడా కీలకంగా మారాయి. జస్ప్రీత్ బుమ్రా, సాయి సుదర్శన్, వాషింగ్టన్ సుందర్ వంటి ఆటగాళ్లు శ్రీలంక టెస్టు సిరీస్‌కు దూరమయ్యారు. గతంలోనూ పలువురు ఆటగాళ్లు ఫిట్‌నెస్ సమస్యల కారణంగా కీలక సిరీస్‌లకు దూరమయ్యారు. ఈ గాయాలు కూడా జట్టు ఫలితాలపై ప్రభావం చూపుతున్నాయని బీసీసీఐ భావిస్తోంది. ముఖ్యంగా స్వదేశంలో దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ గాయపడకపోయి ఉంటే ఫలితాలు భిన్నంగా ఉండేవని బోర్డులో కొంతమంది భావించారట. అన్ని వైఫల్యాలకు గంభీర్‌ను మాత్రమే బాధ్యుడిగా చేయడం సరైంది కాదని బీసీసీఐ భావిస్తున్నట్లు సమాచారం.

**ఊహాగానాలకు చెక్:**

గౌతమ్ గంభీర్‌ను తొలగిస్తే వీవీఎస్ లక్ష్మణ్‌ను తాత్కాలిక టెస్ట్ హెడ్ కోచ్‌గా నియమిస్తారనే ఊహాగానాలు కూడా వచ్చాయి. అయితే ప్రస్తుతం లక్ష్మణ్ బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో హెడ్ ఆఫ్ క్రికెట్‌గా తన బాధ్యతల్లో సంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. అదే సమయంలో డబ్ల్యూటీసీ 2025-27 సైకిల్‌లో శ్రీలంక సిరీస్ తర్వాత భారత్‌కు మరో రెండు సిరీస్‌లు మాత్రమే మిగిలి ఉంటాయి. ఇలాంటి సమయంలో తాత్కాలిక హెడ్ కోచ్‌ను నియమించడం పెద్దగా ప్రయోజనం ఇవ్వదని బీసీసీఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో గంభీర్‌ను కొనసాగించడానికే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం.

**గంభీర్‌కు పూర్తి మద్దతు:**

వన్డే, టీ20 క్రికెట్ విషయానికి వస్తే.. గౌతమ్ గంభీర్‌కు పూర్తి మద్దతు ఉందట. ముఖ్యంగా 2027 వన్డే ప్రపంచ కప్ వరకు ఆయననే టీమిండియా వైట్‌బాల్ హెడ్ కోచ్‌గా కొనసాగించే అవకాశం ఉందని సమాచారం. ప్రస్తుత పరిస్థితుల్లో గంభీర్ హెడ్ కోచ్ పదవికి పెద్దగా ముప్పేమీ లేదని చెప్పవచ్చు. టెస్టు జట్టులో జరుగుతున్న మార్పులు, ఆటగాళ్ల గాయాలు, 2027 ప్రపంచ కప్ లక్ష్యాలను దృష్టిలో పెట్టుకుని బీసీసీఐ ఆయనకు మరింత సమయం ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే రాబోయే సిరీస్‌లలో టీమిండియా ప్రదర్శన ఎలా ఉంటుందనేదే గంభీర్ భవిష్యత్తును నిర్ణయించనుంది.




# ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, మీషోపై లక్షల్లో ఫిర్యాదులు

భారత్‌లో విస్తరిస్తున్న ఇ-కామర్స్, క్విక్ కామర్స్ సేవలపై నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్‌కు భారీ సంఖ్యలో వినియోగదారుల ఫిర్యాదులు వెల్లువెత్తాయి. గతేడాది కాలంలో ప్రముఖ ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్‌ఫారమ్‌లైన ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, మీషోలపైనే అత్యధికంగా ఫిర్యాదులు నమోదు కావడం గమనార్హం. ఈ అంశంపై కేంద్ర సహాయ మంత్రి బీఎల్ వర్మ పార్లమెంట్‌కు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో వివరాలను అధికారికంగా వెల్లడించారు. క్విక్ కామర్స్, ఇ-కామర్స్ విభాగాల పరిధిలో మొత్తం 5.11 లక్షలకు పైగా ఫిర్యాదులు అందినట్లు పేర్కొన్న ఆయన, నిబంధనలు ఉల్లంఘించిన 47 ఇ-కామర్స్ సంస్థలపై కేంద్ర కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ ద్వారా రూ.1.12 కోట్ల జరిమానా విధించినట్లు తెలిపారు. వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులలో ‘ఆర్డర్ చేసిన వస్తువులు డెలివరీ కాకపోవడం’ అనే సమస్యపైనే అత్యధికంగా 79,818 ఫిర్యాదులు నమోదయ్యాయి.దీనితో పాటు బుక్ చేసిన ఉత్పత్తులకు బదులుగా వేరే ప్రొడక్ట్స్ పంపడం, రీప్లేస్‌మెంట్ లేదా రిటర్న్‌లను తిరస్కరించడం, నాణ్యత లేనివి లేదా పాడైపోయిన వస్తువులను సరఫరా చేయడం, సమయానికి రిఫండ్ చేయకపోవడం మరియు నకిలీ ఉత్పత్తులను విక్రయించడం వంటి సమస్యలపై వినియోగదారులు ఫిర్యాదులు నమోదు చేశారు.

వినియోగదారులు ఇ-కామర్స్ సంస్థల వల్ల మోసపోయినా లేదా సరైన సేవలు పొందకపోయినా, కోర్టుకు వెళ్లకుండానే ప్రీ-లిటిగేషన్ దశలోనే పరిష్కారం పొందేందుకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ‘నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్’ను అందుబాటులోకి తెచ్చింది.

# భారత ఫైనాన్స్ రంగంలో బిగ్ డీల్




భారత ఆర్థిక విప్లవంలో భాగమయ్యేందుకు గ్లోబల్ బ్యాంకింగ్ దిగ్గజం బ్యాంక్ ఆఫ్ అమెరికా (బొఫా), ముఖేష్ అంబానీ నేతృత్వంలోని జియో ఫైనాన్షియల్ సర్వీసెస్‌తో సరికొత్త భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ నాన్-బ్యాంకింగ్ విభాగమైన ‘జియో క్రెడిట్’లో దాదాపు 1.9 బిలియన్ డాలర్ల (రూ. 18,268 కోట్లు) పెట్టుబడితో 49.9 శాతం వరకు వాటాను కొనుగోలు చేయడానికి బొఫా ఒప్పందాన్ని ఖరారు చేసింది. ఈ చారిత్రాత్మక డీల్‌లో భాగంగా గ్లోబల్ బ్యాంకింగ్ దిగ్గజం మొదట ప్రిఫరెన్షియల్ షేర్ల ద్వారా 26.5 శాతం వాటాను, ఆ తర్వాత వారెంట్ల ద్వారా మిగిలిన వాటాను సొంతం చేసుకోనుంది. ఈ లావాదేవీకి అవసరమైన నియంత్రణ, చట్టపరమైన అనుమతులు రావాల్సి ఉంది. ఈ ఏడాది జూన్ నాటికి రూ. 30,667 కోట్ల ఆస్తులను కలిగి ఉన్న జియో క్రెడిట్ డిజిటల్ పరిధికి, బ్యాంక్ ఆఫ్ అమెరికా అంతర్జాతీయ అనుభవం, రిస్క్ మేనేజ్‌మెంట్ నైపుణ్యం తోడవ్వడం ద్వారా భారతీయులందరికీ రుణాలు అత్యంత సరసమైన ధరలకే అందుబాటులోకి రానున్నాయి. రెగ్యులేటరీ ఆమోదాలకు లోబడి ఉండే ఈ జాయింట్ వెంచర్‌లో ఇరు కంపెనీలకు బోర్డులో సమాన ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ, జియో క్రెడిట్ ఫైనాన్షియల్ రిపోర్టులు, నిర్వహణ బాధ్యతలు జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ కిందే కొనసాగుతాయి.




# పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ ధరలు

ఈ రోజు(ఆగస్టు 13) పెట్రోల్ డీజిల్ ధరల్లో ఎలాంటి మార్పులు లేవు. ఈ తరుణంలో హైదరాబాద్‌లో ప్రస్తుతం పెట్రోల్ ధర లీటరుకు రూ.115.69గా ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో ఈ రోజు(గురువారం) పెట్రోల్, డీజిల్, CNG ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.

**నేటి పెట్రోల్, డీజిల్, CNG ధరలు..**

హైదరాబాద్
లీటర్ పెట్రోల్ ధర: రూ.115.69
లీటర్ డీజిల్ ధర రూ.103.82
సీఎన్‌జీ ధర:రూ.109.00

వరంగల్
లీటర్ పెట్రోల్ ధర: రూ.115.72
లీటర్ డీజిల్ ధర రూ.103.84
సీఎన్‌జీ ధర:రూ.108.00

విశాఖపట్నం
లీటర్ పెట్రోల్ ధర: రూ.116.79
లీటర్ డీజిల్ ధర రూ.104.49
సీఎన్‌జీ ధర:రూ.92.50

విజయవాడ
లీటర్ పెట్రోల్ ధర: రూ.117.25
లీటర్ డీజిల్ ధర రూ.104.96
సీఎన్‌జీ ధర:రూ.102.00

# పెరిగిన బంగారం ధర



శుభ ముహూర్తాల మాసం.. శ్రావణ మాసం. నేటి నుంచి ఈ మాసం ప్రారంభమైంది. దీంతో గత రెండు రోజులుగా పెరుగుతూ వస్తున్న బంగారం ధర నేడు (గురువారం) చాలా స్వల్పంగా పెరిగింది.10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై రూ.270 పెరిగింది. 22 క్యారెట్ల బంగారంపై రూ.250 పెరిగింది.18 క్యారెట్ల బంగారంపై రూ.210 పెరిగింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం.. ఈ రోజు ఉదయం 10 గంటలకు హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,130గా ఉంది. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,42,200గా ఉంది. 18 క్యారెట్ల బంగారం ధర రూ.1,16,350గా ఉంది.



# అనుపమ షాకింగ్ కామెంట్స్ !

దక్షిణాది చిత్ర పరిశ్రమను దున్నేస్తున్న యంగ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మలయాళ చిత్రం ప్రేమమ్ సినిమాతో 2015 లోనే కెరీర్ ప్రారంభించిన అనుపమ, అ,ఆ సినిమాతో తెలుగులో కూడా సందడి చేశారు. ఆ తర్వాత శతమానం భవతి, రాక్షసుడు, కార్తికేయ 2, టిల్లు స్క్వేర్ లాంటి సినిమాలు చేసి టాలీవుడ్ ఇండస్ట్రీలో కూడా మంచి హిట్లు అందుకున్నారు. అయితే అలాంటి హీరోయిన్ అనుపమ, తాజాగా తన రిలేషన్ గురించి షాకింగ్ కామెంట్స్ చేశారు.తాను రిలేషన్ లో ఉన్న వ్యక్తి నుంచి తీవ్ర వేధింపులు ఎదుర్కొన్నానని ఆమె ఎమోషనల్ అయ్యారు. రెండు సంవత్సరాలు మానసిక హింసను భరించానని వెల్లడించారు. రిలేషన్ ప్రారంభంలో అందరూ ఎంతో ప్రేమ చూపిస్తా-రన్నారు. తను దొరకడం లక్కీ అనే భావన కూడా తెస్తారని.. తర్వాత అపరిచితుడు బయటకు వస్తారంటూ షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. అదొక టాక్సిక్ రిలేషన్ అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. డ్రాగన్ మూవీని ప్రమోట్ కూడా చేయనివ్వలేదని ఆమె సీరియస్ అయ్యారు. ఆ రిలేషన్ వల్ల తాను చాలా కృంగిపోయానని వాపోయారు అనుపమ. తన రిలేషన్ గురించి షాకింగ్ నిజాలు పంచుకున్న అనుపమ.. అతని పేరు మాత్రం బహిర్గతం చేయలేదు. ఇది ఇలా ఉండగా తమిళ నటుడు ధృవ్ విక్రమ్ తో అనుపమ రిలేషన్ లో ఉన్నట్లు చాలా రోజుల నుంచి వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.

# ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చిన 'కాటాలన్'..




మలయాళంలో తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ చిత్రం 'కాటాలన్'. ఇందులో ఆంటోనీ వర్గీస్, సునీల్, దుషారా విజయన్, కబీర్ దుహాన్ సింగ్, జగదీష్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. పాల్ జార్జ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రాన్ని షరీఫ్ ముహమ్మద్ నిర్మించారు. రవి బస్రూర్, అజనీష్ లోకనాథ్ సంగీతం అందించారు. ఈ ఏడాది మే 28న ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'కాటాలన్' తాజాగా ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చింది. ప్రముఖ ఓటీటీ వేదిక 'మనోరమా మ్యాక్స్‌లో' ఈ సినిమా స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది. మలయాళంతో పాటు తమిళం, కన్నడ భాషల్లోనూ ఈ చిత్రాన్ని ఓటీటీలో అందుబాటులోకి తీసుకువచ్చారు. యాక్షన్, క్రైమ్ అంశాలతో తెరకెక్కిన 'కాటాలన్' బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. మరి థియేటర్లలో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ సినిమా ఓటీటీ ఆడియన్స్‌ను ఏ స్థాయిలో అలరిస్తుందో చూడాలి.




# ఆ పరిణామాలన్నీ ఉత్కంఠభరితంగా





మాస్ మహారాజా రవితేజ, డైరెక్టర్ శివ నిర్వాణ కాంబినేషన్‌లో రాబోతున్న ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా 'ఇరుముడి'. ప్రియా భవాని శంకర్ హీరోయిన్‌గా సాయి కుమార్ ప్రత్యేక పాత్రలలో కనిపించనున్న ఈ చిత్రానికి జీవి ప్రకాశ్ సంగీతం అందిస్తున్నాడు. మైత్రి మూవీ మేకర్స్ అత్యంత ప్రతిష్టాత్మంగా నిర్మిస్తుంది. తాజాగా ఈ చిత్రం ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ ట్రైలర్‌లో తండ్రీకూతుళ్ల సెంటిమెంట్ ఆద్యంతం ఆకట్టుకుంటుండగా.. ప్రజెంట్ ఈ ట్రైలర్‌కు నెట్టింట విశేష స్పందన లభిస్తుంది.ఇందులో భాగంగా.. ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌లో దర్శకుడు శివ నిర్వాణ మాట్లాడుతూ.. ఇరుముడి' కథాంశంపై ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తాగుడుకు బానిసైన ఒక వ్యక్తి (రవితేజ) అయ్యప్ప మాల ధరించడం వల్ల 41 రోజుల పాటు మద్యపానానికి దూరంగా ఉండాల్సి రావడం, దాని చుట్టూనే ప్రధాన ఘర్షణ (కన్ఫ్లిక్ట్) నడుస్తుందని ఆయన వెల్లడించారు. ఈ 41 రోజుల సమయాన్నే స్క్రీన్‌ప్లే టైమ్‌లైన్‌గా మార్చుకుని, ఫస్టాఫ్, సెకండాఫ్‌లోని సన్నివేశాల్ని అనుసంధానించిన తీరు ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంటుందని తెలిపారు. ఈ పరిణామాలన్నీ కథను మరింత ఆసక్తికరంగా, ఉత్కంఠభరితంగా మారుస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాగా.. ఈ సినిమా ఈనెల 21వ తేదీన థియేటర్స్‌లలో విడుదల కానుంది.

# సహ నటుడిపై ప్రీతీ ముకుందన్ ప్రశంసలు

వరుస హిట్స్‌తో తెలుగు, తమిళ చిత్రాల్లో మోస్ట్ వాటెంట్ హీరోయిన్‌గా దూసుకుపోతున్న యంగ్ బ్యూటీ ప్రీతీ ముకుందన్ నుంచి వస్తోన్న రొమాంటిక్ థ్రిల్లర్ చిత్రం 'అనిబిల్ అవన్'. ఈ మూవీలో అశోక్ సెల్వన్ హీరోగా నటిస్తుండగా,, ఆర్. కార్తికేయన్ దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ మూవీ నంచి ఫస్ట్ లుక్ పోస్టర్‌తో పాటు టైటిల్ టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ సందర్భంగా ప్రీతీ ముకుందన్ సినిమ విశేషాలు పంచుకుంది. 'ముందుగా చెప్పాలంటే.. ఈ స్పీచ్ కోసం నేను ఎలాంటి ప్రిపరేషన్స్ చేసుకోలేదు.. కానీ ఈ రోజు మీ అందరినీ ఇక్కడ చూడటం నాకు చాలా సంతోషంగా ఉంది.ప్రొడ్యూసర్ అభినయ సెల్వమ్ మేడం.. నాపై నమ్మకం ఉంచినందుకు మీకు చాలా ధన్యవాదాలు. అశోక్ సెల్వన్ మీకు ఎలా కృతజ్ఞతలు చెప్పాలో కూడా నాకు నిజంగా తెలియడం లేదు. నేను కలిసి పనిచేసిన అత్యుత్తమ వ్యక్తులలో మీరు ఒకరు. తోటి నటీనటులకు తగినంత ప్రాధాన్యతనిస్తూ, ఎలాంటి అభద్రతా భావం లేకుండా వారి పాత్రలు అద్భుతంగా పండేలా మీరు సహకరించే తీరు నిజంగా గొప్ప విషయం. ఇక డైరెక్టర్ కార్తికేయన్ మీరు అద్భుతమైన పనితీరును కనబరిచారు. మీ రచన (స్క్రిప్ట్) నిజంగా ఆకట్టుకునేలా ఉంది. మహిళలకు మీరు ఇచ్చిన ప్రాధాన్యత, అలాగే అశోక్ సెల్వన్, నా పాత్రలను మీరు తీర్చిదిద్దిన విధానం నిజంగా ప్రత్యేకమైనవి. మొత్తంగా ఇందులో నన్ను భాగం చేసినందుకు అనిబిల్ అవన్ చిత్ర బృందానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు' అంటూ సంతోషం వ్యక్తం చేసింది ప్రీతి.



# ఆద్యంతం ఆసక్తికరంగా 'హైవాన్' టీజర్



అక్షయ్ కుమార్, సైఫ్ అలీఖాన ప్రధాన పాత్రల్లో ప్రముఖ దర్శకుడు ప్రియదర్శన్ రూపొందిస్తున్న లేటెస్ట్ సినిమా 'హైవాన్'. ఈ సరికొత్త థ్రిల్లర్‌ను కేవీఎన్ ప్రొడక్షన్స్, తెస్పియన్ ఫిలింస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ ప్రెస్టీజియస్ మూవీతో ఫస్ట్ టైమ్ నెగిటివ్ క్యారెక్టర్‌లో నటిస్తున్నారు అక్షయ్ కుమార్. 'హైవాన్' సినిమా సెప్టెంబర్ 11న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతుండగా.. తాజాగా టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన ఈ టీజర్‌లో మూవీలోని ప్రధాన పాత్రధారులు సైఫ్ అలీ ఖాన్, అక్షయ్ కుమార్ క్యారెక్టర్స్‌ను పరిచయం చేశారు. సైఫ్ అలీఖాన్‌ని దివ్యంగుడి పాత్రలో చూపించడం ఆసక్తి రేపుతోంది. అక్షయ్ కుమార్ ఇంటెన్స్ క్యారెక్టర్‌లో కనిపించారు. భవనంపై నుంచి నోట్ల కట్టలు కిందికి పడటం, ఒకరు గాయాలతో సహాయం కోసం వేచి చూస్తుండటం టీజర్‌లో క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది. డైరెక్టర్ ప్రియదర్శన్ తన మార్క్ థ్రిల్లర్ మూవీని హైవాన్‌లో ప్రేక్షకులకు చూపించబోతున్నట్లు టీజర్ ప్రామిస్ చేస్తోంది. ఇప్పటికే రిలీజ్ చేసిన "హైవాన్" ఫస్ట్ లక్ పోస్టర్ పాన్ ఇండియా స్థాయిలో హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. ఇప్పుడు టీజర్ కూడా భారీ రెస్పాన్స్ తెచ్చుకునేలా కనిపిస్తోంది.

Edited, Printed, Published & Owned by **KOMARAJU SRINIVASULU** and Printed at **Ramu Graphics**, Shop No:5,Near Clock Tower Church Compound, Nalgonda District (T.S.), Published From: KOMARAJU SRINIVASULU, Village: Anthaiah Gudem, Post: Duppalapally, Mandal: Thipparthy-508247, Dist. Nalgonda, (T.S) **Editor: KOMARAJU SRINIVASULU. Cell: 7730032999, E-mail: flashindiadaily@gmail.com, www.flashindianews.com, RNI No. APTEL/2010/33229**